
18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 30 జనవరి 2025 పేజీలు : 12

# విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్స్ క్యాంపస్ లో ఘటన**

**అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది**

**ప్రమాదం నుంచి బయటపడిన విద్యార్థిని**



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 29) :గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని మైసమ్మగూడలో గల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్స్ క్యాంపస్ లో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఉత్తీర్ణత సాధించేలా పరీక్షలు రాయలేదన్న మనస్తాపంతో ఆ కళాశాల నాల్గవ అంతస్తు కిటికీలోంచి దూకేందుకు ప్రయత్నించగా వెంటనే తేరుకున్న సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై విద్యార్థినిని కిందికి దూకకుండా నివారించారు. దీంతో అందరూ సదరు విద్యార్థినికి ఎలాంటి అపాయం చోటు చేసుకోకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# క్వాంటం లైఫ్ యూనివర్సిటీని సందర్శించిన ఒడిశా హైకోర్టు జడ్జి

**-వికారాబాద్ జిల్లా ప్రజలకు ఈ ధ్యాన కేంద్రం గొప్పవరం**

**-ఒడిశా హైకోర్టు జడ్జి జస్టిస్ చిత్తరంజన్ దాస్**



ఒడిస్సా జడ్జి జస్టిస్ చిత్తరంజన్ దాస్ పూల బోకేతో స్వాగతం పలుకుతున్న క్వాంటం యూనివర్సిటీ నిర్వాహకులు.

కోటపల్లి,మేజర్ న్యూస్ (జనవరి 29): వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల పరిధిలోని నాగసన్పల్లి గ్రామం కొండ ప్రాంతంలో ఉన్న క్వాంటమ్ లైఫ్ యూనివర్శిటీ నీ ఒడిషా హై కోర్టు జడ్జి జస్టిస్ చిత్తరంజన్ దాస్ వారి సతీమణి అబిప్సా దాస్ తో కలసి సందర్శించారు.. లైఫ్ యూనివర్శిటీ నిర్వాహకులు పీ.రాజశేఖర్ శ్రీదేవీలు వారికి ఘన స్వాగతం పలికి యూనివర్శిటీ లో జరుగుతున్న కార్యక్రమాల పై ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఒడిషా హై కోర్టు జడ్జి జస్టిస్ చిత్తరంజన్ దాస్ యూనివర్సిటీలోని గోశాలను సందర్శించి గోవులకు దాన, అరటి పనులను తినిపించిన అనంతరం మాట్లాడుతూ.. మిగతా 3లో

# మాటలతో పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కు పట్టడం ఖాయం**

**రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్**

**చేవెళ్ల పార్లమెంట్‌లో 7 అసెంబ్లీ స్థానాలు గెలువడమే లక్ష్యం**

**అన్ని గ్రామాల్లో బీజేపీ జెండా కార్యక్రమం**

**ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 29)ః కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో పబ్బం గడుపుతుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఓబిసిమోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్ అన్నారు. చేవెళ్లలో షాబాద్ చౌరస్తాలో బుధవారం బీజేపీ జెండా కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిదర్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్‌లతో కలిసి పాల్గొని బీజేపీ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల పార్లమెంట్‌లో బీజేపీ జెండా ఎగరవేయడం గొప్ప విషయమని, రైతులకు, పేదలకు అందుబాటులో ఉంటామని తెలిపేందుకు బీజేపీ జెండా గుర్తు చేస్తుందన్నారు. పదేళ్లలో ప్రధాని మోడీ ఎన్నో సంక్షేమాభివృద్ధి పథకాలు ప్రారంభించారని తెలిపారు. దళారి వ్యవస్థ లేకుండా పదేళ్లలో రూ. 25లక్షల కోట్ల ఆదాయం పేదల, రైతుల అకౌంట్లలో జమ చేయడం జరిగిందన్నారు. మిగతా 2లో

# తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్ గౌతం

**- విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 29)ః హకీంపేట్‌లోని తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ ను బుధవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సందర్శించి విద్యార్థుల విద్యా, క్రీడా అభివృద్ధి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలో మాత్రమే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు వారి భవిష్యత్తుకు కీలకమని అన్నారు. ప్రత్యేకంగా రాకెట్ క్రీడలను (టెన్నిస్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్) స్కూల్‌లో ప్రవేశపెట్టి విద్యార్థులను ప్రోత్సహించాలని స్పెషల్ ఆఫీసర్‌కి సూచించారు. మిగతా 3లో

# విద్య, వైద్యం, నిరుద్యోగ సమస్యలకు అధిక ప్రాధాన్యత

**గత ప్రభుత్వంలో విద్యను విద్వంసం చే శారు**

**31న మొగిలిగిద్దకు సీఎం రేవంత్ రెడ్డి**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 29): కాంగ్రెస ప్రభుత్వం విద్య, వైద్యరంగంతో పాటుగా నిరుద్యోగ సమస్యలను అధిగమించేందుకు మొదటి ప్రాధాన్యత నిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల కోసం 40 శాతం మెస్ చార్జీలను , 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిందని గుర్తుచేశారు. పదేళ్ల కాలంలో ప్రభుత్వ పాఠశాల విద్యను గత పాలకులు విద్వంసం చేశారన్నారు. అధికారంలోనికి వచ్చిన తరువాత ఉపాధ్యాయ బదిలీలు చేపట్టి, అవసరమైన పాఠశాలలకు ఉపాద్యాయులను కేటాయించామని తెలిపారు. మొగిలిగిద్ద గ్రామ అభివృద్ధి కోసం, గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల 150వ వసంతాల వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హజరుకావాలని పాఠశాల పూర్వ విద్యార్థి ప్రొఫేసర్ హరగోపాల్ సీఎంను కోరగా అందుకు ఆయన అంగీకరించారన్నారు. ఈ నెల 31 న మొగిలిగిద్ద గ్రామానికి సీఎం వస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన కొత్తలోనే తాను మొగిలిగిద్ద పాఠశాలను సందర్శించి తన వంతుగా అక్కడ స్వంత ఖర్చులతో కనీస వసతులను కల్పించానని తెలిపారు. బ్రిటిష్ కాలంనాటి నుండి ఉన్న మొగిలిగిద్ద పాఠశాలకు ఎంతో చరిత్ర ఉందని, అక్కడ చదివిన విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలను అందుకున్నారని తెలిపారు. సీఎం రాకతో మొగిలిగిద్ద పాఠశాల, గ్రామ రూపురేఖలు మారబోతుదన్నాయని అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో కూడా జూనియర్ కళాశాల నిర్మాణం కోసం అందరితో కలసి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నామని, అనుకున్న సమయంలోనే ఆ పని పూర్తిచేస్తామన్నారు.

బండి కాదు తొండి సంజయ్ ...

ప్రజల పక్షాన ఉద్యమ నౌకగా పేరు గాంచిన గద్దర్‌కు పద్మ భూషన్ అవార్డు దక్కడంపై బీజేపి నాయకుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన ఆయన బండి సంజయ్ కాదని తొండి సంజయ్ అని ఎద్దేవా చేశారు. ప్రజల తరపున ప్రభుత్వంపై పోరాటాలు, తన ఆట పాటలతో విప్లవాన్ని సృష్టించిన గద్దర్ కు పద్మ భూషన్ అవార్డు రావడం సంతోషకరమైన విషయమన్నారు. కొంత మంది అవకాశవాదులు అధికారం కోసం ఉద్యమాలను అడ్డుపెట్టుకుని అందలం ఎక్కుతారని వారి మాటలను పట్టించుకునే పని లేదన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, జగదీశ్వర్, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజు, జంగ నర్సింహ్మ యాదవ్, సీనియర్ నాయకులు రఘునాయక్, సయ్యద్ సాదిఖ్, ఖాదర్ ఘోరి, జాంగారి రవి, నల్లమోని శ్రీదర్, సీతారాం , ప్రకాశ్, సుక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నీతి,పనికి మాలిన వ్యక్తి ఎమ్మెల్సీ



- మంచి చేస్తే ఓర్వలేని తనం
- నీవల్ల ముగ్గురి ప్రాణాలు పోయాయి..నీపై 32 కేసులున్నాయి
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ఫైర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 29): మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నీతి మాలిన, పనికిమాలిన వ్యక్తి అని, రాజకీయాలకు అతీతంగా మంచి కార్యక్రమాలు చేస్తుంటే ఓర్చుకోలేని వ్యక్తి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి మండి పడ్డారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టణంలోని జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి కావడంతో తాను చదువుకున్న కళాశాల కోసం ఏదైనా చేయాలనే ఆలోచన చేసినప్పునడు పూర్వ విద్యార్థులంతా కలిసి కళాశాల నిర్మాణం చేయాలని అనుకున్నారని అన్నారు. ఇందుకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునివ్వగా దాతలు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంఘాలు, జర్నలిస్టులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఇలా అందరూ భాగస్వాములయ్యారని తెలిపారు. వీర్లపల్లి శంకర్ ది బిల్డప్ అంటూ ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న 800 మంది విద్యార్థులకు నిరంతరం సొంత ఖర్చులతో బోజన వసతి కల్పించిన ఆయనపై నిందలు వేస్తే ఫలితం అనుభవించాల్సి వస్తుందన్నారు. షాద్‌నగర్ హైయ్యర్ ఎడ్యుకేషన్ సొసైటీని ఫామ్ చేసి వచ్చిన ప్రతి పైసాను ఆ అకౌంట్ ద్వారా కొనసాగిస్తున్నామన్నారు. ముగ్గురు ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన నీపై 32 కేసులు నమోదయ్యాయని ఎన్నికల అఫడ విట్‌లో చూపిన నీవా మా ఎమ్మెల్యేపై మాట్లాడేది అంటూ విమర్శించారు. తడి బట్టలతోషాద్‌నగర్ చౌరస్తాలో మాట్లాడటానికి సిద్ధం కావాలని అనవసంగా అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తే మంచిది కాదన్నారు. స్వార్థం , స్వలాభం కోసం నీలా ప్రజలను మోసం చేయలేదని, మీ ఊరిలో నీ గురించి అడిగితే చిట్టా మొత్తం బయటపెడతారని అన్నారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ మాట్లాడుతూ 10 ఏళ్ల అధికారంలో ఉండి మొగిలిగిద్ద , చించోడ్ లను మండలాలుగా ఎందుకు చేయలేదో చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్ దత్తత తీసుకున్న మొగిలిగిద్దకు ఏం చేశారో చెప్పాలన్నారు. శాసన మండలిలో మాట్లాడే సమయంలో మొగిలిగిద్దను మండలం చేయాలని, బయటకు వచ్చాక చించడ్ ను కూడా మండలం చేయాలని డిమాండ్ చేసే నీకు ఏం మాట్లాడుతున్నావో అర్థం అవుతుందా అని ప్రశ్నించారు. సీఎం మొగిలిగిద్దకు రావడాన్ని జీర్ణించుకోలేక ఇలా మాట్లాడుతున్నారన్నారు. మీరు చేసిన మండల కేంద్రాల్లో కార్యాలయాలు కూడా లేవని అద్దె గదుల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల్లో కుర్చిలు, బెంచీలు లేవనే విషయం మీకు తెలియనట్టు ఉందన్నారు. అడ్డగోలుగా బీఆర్‌ఎస్ చేసిన మండలాలకు మీ కోటి రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, ముబారక్, వీర్లపల్లి మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## మాటలతో పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి...** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటిలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. మాటలతో పబ్బం గడుపుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. గెలవకముందు ఒక మాట గెలిచాక అంక్షలు విధించి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. మహిళలకు పెన్షన్, తులం బంగారం, రైతులకు రూ.15వేలు ఇస్తానని రూ.12వేలు ఇచ్చేందుకు కోత విధించడం ఏమిటాని ప్రశ్నించారు. రూ.10వేల కోట్ల అప్పు తెచ్చి రైతుభరోసా ఇస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక రాహుల్‌గాంధీ ప్రజల్లో తిరగలేని పరిస్థితి ఉందన్నారు. భారీ ప్రాజెక్టుల పేరుతో డబ్బులు దండుకుంటున్నారని మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం రైతుల ఊసురు పోసుకుంటుందన్నారు. కేసీఆర్‌కు పట్టిన గతే రానున్న ఎన్నికల్లో రేవంత్‌కు పడుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే రైతులకు, యువతకు, ప్రజలకు ఏం చేయాల్లో ప్రణాళికబద్ధంగా వెళ్తామన్నారు. తెలంగాణను సస్యశ్యామలం చేసే అవకాశం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోతుందని విమర్శించారు. అనంతరం ఎంపీ కొండా మాట్లాడుతూ.... బీజేపీ చిత్తాశుద్ధితో పనిచేస్తుందని ఇతర పార్టీల్లో కోట్లాడుకుంటున్నారని, బీజేపీలో కలిసికట్టుగా పనిచేస్తున్నారని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 7అసెంబ్లీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. చేవెళ్లలోని ప్రతి గ్రామంలో బీజేపీ జెండా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువ నాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు కృష్ణగౌడ్, దుద్దాగు సత్తయ్య, ఇంద్రాసేనరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆశోక్, జయసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధుల ఆర్థిక సహాయం

- స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబీకులను పరామర్శించి రూ.10వేలు అందజేసిన మాజీ ప్రజాప్రతినిధులు
- ప్రమాద ంలో గాయపడ్డ బిఆర్ఎస్ కార్యకర్తకు మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి రూ. 5వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 29): కడ్తాల మండల కేంద్రానికి చెందిన వరికుప్పల బాలయ్య గతకొన్ని రోజులక్రిందట మృతిచెందారు. ఈమేరకు బుధవారం స్థానిక నాయకులతో కలిసి సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణలు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ తరఫున వైస్ ఎంపిపి ఆనంద్ 5వేల రూపాయలు, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి 5వేల రూపాయల చొప్పున మొత్తం 10వేల రూపాయలను మృతుడి కుటుంబీకులకు అందజేశారు. అనంతరం ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బీఆర్‌ఎస్ కార్యకర్త కేశని మహేష్‌ను పరామర్శించి



మెరుగైన వైద్య సేవల కోసం మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామపంచాయతీలోనే కాకుండ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలు, తాండాలలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామని బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, నాయకులు మూడ అశోక్, అమృతం పాండు దేరంగుల నాగార్జున, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డిని సన్మానించిన 12వ వార్డు ప్రజలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 29) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేశానని మాజీ కౌన్సిలర్ గున్నాల అమరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం వార్డుకు చెందిన పలువురు మాజీ కౌన్సిలర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను ఐదేళ్ల కాలంలో కౌన్సిలర్‌గా ప్రజల కోసం నిరంతరం పని చేశానని తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ నిధులతో మంజీరా వాటర్ లైన్, డ్రైనేజీ లైన్, సీసీ రోడ్లు, వీధిదీపాలు, కరెంట్ స్తంభాలు, కమ్యూనిటీ హాల్, గ్రంథాలయం, స్మశానవాటిక కంపౌండ్ వాల్, శివాజీ ప్లే గ్రౌండ్ కంపౌండ్ వాల్, మహిళలకు ఓపెన్ జిం, బస్తీ దవాఖానాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను నిర్వహించానని గుర్తు చేశారు. రూ.25 కోట్లను అభివృద్ధికి వెచ్చించడం జరిగిందన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి



కందుకూరు, మేజర్ (జనవరి 29): బండి సంజయ్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు లికిత్ కుమార్ ఎన్ఏస్ఐ కందుకూర్ మండల అదెక్షులు ప్రభాకర్ లు డిమాండ్ చేశారు. బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదవుల కోసమో, డబ్బు కోసమో, అవార్డుల కోసమో గద్దర్ పని చేయలేదని, తెలంగాణ కోసం, పేద ప్రజల కోసం, అణగారిన వర్గాల కోసం గద్దర్ పోరాడారని తెలిపారు. శరీరంలో బుల్లెట్లు ఉంచుకొని కూడా ప్రజల కోసం కొట్లాడిన వ్యక్తి గద్దర్. మీరు తక్కువ చేసి మాట్లాడినంత మాత్రాన గద్దర్ స్థాయి తగ్గదు అసలు అవార్డులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమా ? లేక బీజేపీ పార్టీనా ? అని ప్రశ్నించారు బండి సంజయ్ మాటలు వెనకి తీసుకొని తక్షణమే భైరంగా కషమపణ కోరాలి అని అన్నారు. బండి సంజయ్ తక్షణమే యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షేమపణ చెప్పాలని లేని పక్షాన బీజేపీ నాయకులని బయట తిర్గనివ్వమని వారికి తగ్గిన బుద్ధి చెప్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు లికిత్ కుమార్,ప్రభాకర్,అజయ్,రాజ్ కుమార్,నరేష్,శివ,విధ్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా వడ్ల అరవింద్ చారి



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 29): భారతీయ జనతాపార్టీ నందిగామ మండల అధ్యక్షులుగా వడ్ల అరవింద్ చారి ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సమర్ధ వంతంగా నిర్వర్తించి రాబోవు స్థానిక ఎన్నికల్లో బీజెపి మద్ధతు అభ్యర్థుల విజయానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. తన నియమాకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్కా నర్సింహ్మారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్, మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చేవెళ్లకు తరలిన బీజేపీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 29) : భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ నుంచి మాజీ ఉప సర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా చేవెళ్లకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నిరుడు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారన్నారు. బీజేపీ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ మారిందని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పని చే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిరణ్, లక్ష్మణ్, నరేష్, బాలరాజ్, ప్రేమ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్ గౌతం


స్పోర్ట్స్ స్కూల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతం పోట్రూ

**మొదటిపేజీ తరువాయి...** కలెక్టర్ గౌతం స్కూల్‌లోని తరగతి గదులు, క్రీడా ప్రాక్టీస్ హాళ్లు, గ్రౌండ్స్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ చార్ట్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులకు సమతుల్య ఆహారం అందుతున్నదా లేదా అనే విషయాన్ని పరిశీలించి, ప్రోటీన్, పోషకాహార విలువలు కలిగిన ఆహారాన్ని అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా, క్రీడల ప్రాక్టీస్ హాలులో పరికరాలను పరిశీలించి, అవి సక్రమంగా ఉపయోగంలో ఉన్నాయా అనే విషయాన్ని అధికారుల వద్ద నుండి తెలుసుకున్నారు. ఓపెన్ గ్రౌండ్స్‌లో వీక్షకుల కోసం సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్కూల్ విద్యార్థుల వివరాలు:తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రావు కలెక్టర్‌కు స్కూల్‌కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ప్రస్తుతం 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు మొత్తం 430 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రతి సంవత్సరం 40 మంది విద్యార్థులను అడ్మిషన్ తీసుకుంటారు. ఉదయం 10 గంటల నుంచి 3 గంటల వరకు తరగతులు నిర్వహించబడుతాయి. ఉదయం, సాయంత్రం క్రీడా ప్రాక్టీస్ జరుగుతుందని, విద్యార్థుల శారీరక అభివృద్ధికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.

**మెడికల్ సేవలు:**

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం మెడికల్ రూం, మెడికల్ ఆఫీసర్, మెడిసిన్, ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయని స్కూల్ అధికారులు తెలిపారు. క్రీడల కారణంగా గాయాల బారినపడే విద్యార్థులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి గోపాల్ రావు, స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్, మెడికల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిమిషం వార్డు సమస్యలు పరిష్కారంకై కృషి చేశాము

- గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్
- సబితా - ఆంజనేయులు దంపతులకు ఘన సన్మానం





కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 29):"ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు నా వంతు కృషి ప్రతి నిమిషం చేశామని నాగారం మున్సిపల్ 7వ వార్డు మాజీ కౌన్సిలర్ గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మీ సహకారంతో మరిన్ని సేవలు అందిస్తానని కాలనీవాసులను ఉద్దేశించి వారు హామీ ఇచ్చారు. నాగారం మున్సిపాలిటీలో విజయవంతంగా ఐదు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా 7వ వార్డుకు కౌన్సిలర్ గా చేసిన సేవలకు గాను గూడూరు సబితా ఆంజనేయులు దంపతులకు కాలనీ వాసులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో, కాలనీ నేతలు, ఉద్దమర్రి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నల్ల కృష్ణా రెడ్డి, గుండు మధు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.



ఈ సందర్భంగా గూడూరు సబితా-ఆంజనేయులు దంపతులకు పుష్పగుచ్ఛం, మెమెంటో అందజేసి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

**గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ:**

"ఈ ఐదేళ్ల కాలంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేశాను. ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేశాను. ప్రజల అభివృద్ధే నా లక్ష్యం. నా ప్రయాణంలో నాకు సహకరించిన వార్డు ప్రజలకు, కుటుంబానికి, రాజకీయ సహచరులకు, అధికారులకు, మద్దతుదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. మీరు అందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే మరిన్ని మంచి పనులు చేయగలుగుతాను" అని పేర్కొన్నారు.

**గూడూరు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ:**

"నా సతీమణి గూడూరు సబితా ప్రజా సేవలో అంకితభావంతో పని చేయడం, ప్రజల అవసరాలను గుర్తించి వాటికి పరిష్కారం చూపడం గొప్ప విషయంగా భావిస్తున్నాను. ప్రజల మద్దతుతోనే ఈ విజయాన్ని సాధించగలిగాం. భవిష్యత్తులోనూ మీ అందరి ఆశీర్వాదంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాం" అని తెలిపారు.

**సహచర కౌన్సిలర్లు:** 2వ వార్డు కౌన్సిలర్ నాగేష్ - ప్రజలు నాపై పెట్టిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేశాను. మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

6వ వార్డు కౌన్సిలర్ కౌకుంట్ల అనంత రెడ్డి - మున్సిపాలిటీ అభివృద్ధిలో మా వంతు సహకారం అందించామని గర్వంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధు గౌడ్ టీమ్ సభ్యులు మండలి వాసవి శ్రీనివాస్ రావు, అంజలి సురేందర్ రెడ్డి, పావని జైపాల్ రెడ్డి, అరుణ యాదగిరి, శ్వేతా శ్రీశైలం, నగరత్న రమణ, జ్యోతి తిరుపతి, పావని పాపా, సుజాత ఆనంద రాజు, గంగ బాలరాజు, నాగమణి, కవిత నవీన్, మాధవి కృష్ణ, సంధ్య బిక్షపతి, వెంకన్న నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# మేడ్చల్ మండలంలో రుణమాఫీ కానీ రైతులు 1993 మంది

- కేవలం 1142 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ
- మిగిలిన రైతులకు రుణమాఫీ చేయాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 29) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు రుణమాఫీ పథకంలో భాగంగా మేడ్చల్ మండలంలో 3,135 మంది అర్హులైన రైతులు ఉండగా అందులో 1,142 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని మిగిలిన 1,993 మందికి రుణమాఫీ చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి బుధవారం డబిల్ పూర్ పీఏసీఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, మేడ్చల్ పీఏసీఎస్ చైర్మన్ రణదీప్ రెడ్డి, పూడూరు పీఏసీఎస్ చైర్మన్ సుధాకర్ రెడ్డిలు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డి, మధు, దేవేందర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# క్వాంటం లైఫ్ యూనివర్సిటీని సందర్శించిన ఒడిశా హైకోర్టు జడ్జి


పిరమిడ్‌లో ధ్యానం చేస్తున్న జస్టిస్ చిత్తరంజన్ దాస్.

**మొదటిపేజీ తరువాయి...** డాక్టర్ న్యూటన్ కొండవీటి, డాక్టర్ లక్ష్మీ కొండవీటి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు, ఎంతో అద్భుతం అని అన్నారు... ఈ వికారాబాద్ జిల్లా పరిధిలో క్వాంటమ్ లైఫ్ యూనివర్సిటీ ఉండటం ఇక్కడి ప్రజల అదృష్టం అని కొనియాడారు.. అనంతరం పిరామిడ్ లో జస్టిస్ చిత్తరంజన్ దాస్ వారి సతీమణి ధ్యానం చేశారు.. లైఫ్ యూనివర్సిటీ నిర్వాహకులు వారికి సన్మాన సత్కరులు చేపట్టారు.. వీరి తోపాటు.. ఆచార్య పవన్, హారిక, నిర్మల, కృష్ణ, వికారాబాద్ జిల్లా కోర్టు ఫీల్డ్ అధికారి కాజా మైనోద్దీన్, పోలీస్ అధికారులు ధారూర్ సీఐ రఘురాములు, కోట్ పల్లి ఎస్సై గఫార్, అమర్, సుధాకర్, ఆంజనేయులు, లీలావతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


గోశాలలో గోవులకు దాన తినిపిస్తున్న జస్టిస్ చిత్తరంజన్ దాస్.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి
- వీధి వ్యాపారులకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఏసీపీ



మేడ్చల్, మేజర్ న్యూస్( జనవరి 29) :మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో రద్దీగా ఉండే రహదారుల్లో వీధి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి బుధవారం మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వీది వ్యాపారాలు రద్దీగా ఉండే రోడ్లపై నిర్వహించవద్దని సూచించారు. అలా చేస్తే ట్రాఫిక్ కు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. వ్యాపారులు తమకు కేటాయించిన స్థలాల్లోనే వ్యాపారం చేసుకోవాలని సూచించారు. రోజు రోజుకి పట్టణంలో రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ అధికారులు తీసుకుంటున్న చర్యలకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్, ఎస్సై పరశురాం, తాజా మాజీ కౌన్సిలర్ స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I VAGGULA SURENDRA YADAV S/o VAGGULA SHANKARAIAH YADAV R/O.HN.1-65/1,Annaram Village,Faraooqnagar Mandal,Ranga Reddy District, Telangana State-509202. Have Changed My Name From VAGULA SURENDRA YADAV (Old Name) to VAGGULA SUREN-DRA YADAV (New Name) For All Record Purposes.

# ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చండి

- అప్పట్లో పోరాటాలు చేశారు.. ఇప్పుడు అధికారంలో ఉన్నారు
- ప్రభుత్వ కళాశాలకు చందాలు ఎందుకో సీఎం స్పందించాలి
- మొగిలిగిద్ద, చించోడ్‌ను సీఎం మండలాలుగా ప్రకటించాలి
- ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 29): ఎంతో చరిత్ర కలిగిన మొగిలిగిద్ద మండలాన్ని సీఎం ప్రకటించి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని, అదేవిదంగా చించోడ్‌ను కూడా మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి డిమాండ్ చే శారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి 31న మొగిలిగిద్ద గ్రామాన్ని సందర్శించడం సంతోషకరమైన విషయమని, అభివృద్ధికి అందరూ సహక రిస్తామని అన్నారు. గ్రామాభివృద్ధితో పాటు మొగిలిగిద్ద గ్రామాన్ని మండలంగా చేయాలనేది ఎంతో కాలంగా గ్రామస్థుల డిమాండ్ ఉందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు మండలంకోసం గ్రామస్థులు ఉద్యమిస్తున్న తరుణంలో వాళ్లకు మద్దతు పలికి అప్పటి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులపై దుమ్మెత్తిపోశారని గుర్తు చేశారు. ఇందుకు సంబందించి ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న వీర్లపల్లి శంకర్ అప్పట్లో మాట్లాడిన వీడియోను ఆయన మీడియా ముందుంచారు. అప్పట్లో పోరాటాలు చేసిన మీరు ఇప్పుడు అధికారంలో ఉన్నారని, అన్న మాట ప్రకారం మొగిలిగిద్ద, చించోడ్ గ్రామాలను మండ లాలుగా ప్రకటించాలన్నారు. ముఖ్యమంత్రి మొదటి సారి నియోజకవర్గానికి వచ్చి ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపనకు హాజరైనపుడు లక్ష్మీదేవిపల్లి మాట తీయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత 200 గ్రామపంచాయితీలు, పలు మండలాలను ఏర్పాటు చేసిందని మరి మొగిలిగిద్దను ఎందుకు మండలంగా చేయలేదో చెప్పాలన్నారు. మొగిలిగిద్ద , చించోడ్ మండలాల విషయంలో కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేస్తే ప్రజలు క్షమించరని అన్నారు. మొగిలిగిద్ద , చించోడ్ లను మండలాలుగా ఏర్పాటు చేస్తే తనవంతుగా మండలానికి కోటి రూపాయల చొప్పున రెండు కోట్ల రూపాయలను అందిస్తాన న్నారు.

జూనియర్ కళాశాల నిర్మాణంపై సీఎం స్పందించాలి...

షాద్‌నగర్ పట్టణంలో చందాలు చేస్తూ నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యవహారంపై సీఎం స్పందించాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వానికి చేతగాక చందాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒకవేళ ప్రభుత్వం ఆ పరిస్థితుల్లో ఉంటే తాను కూడా వస్తుపరంగా కళాశాల భవనం కోసం చందా ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నానని అన్నారు. వివాదాలకు నిలయంగా మారిన సౌత్ గ్లాస్, స్వస్తిక్ పరిశ్రమల యాజమాన్యం నుండి కాలేజికి లక్షల రూపాయల నిధులు సేకరించడాన్ని ఏమనుకోవాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మొగిలిగిద్ద గ్రామస్థులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి రథోత్సవం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 29)ః చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి రథోత్సవం బుధవారం సాయంత్రం అంగరంగవైభవంగా రథోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది అమావాస్య రోజున రథోత్సవ వేడుకలను నిర్వహించడం అనావాయితీగా వస్తుంది. ఇందులో భాగంగానే మండల కేంద్రంలోని శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామిల ఉత్సవ మూర్తులను రథంపై పెట్టి గోవింద నామస్మరణతో చేవెళ్ల గ్రామంలోని ప్రధాన రోడ్డుపై రథాన్ని ఊరేగించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వరకు ఈ రథోత్సవాన్ని భక్తులు లాగుతూ తీసుకెళ్లారు. దారిపోడవున భక్తులు రథోత్సవంపై కొలువుదీరిన దేవతలకు పూజలు నిర్వహించారు. గోవిందనామస్మరణతో గ్రామం మర్మోగింది. రథాన్ని లాగేందుకు సైతం భక్తులు పోటీ పడ్డారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా



పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద స్వామివారికి అభిషేకం, అర్చన తదితర కార్యక్రమాలను ప్రధాన పూజారులు వామనాచార్యులు, కన్న పంతుల ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈవేడుకల్లో మాజీ ఎంపిపిలు విజయలక్ష్మిరమణారెడ్డి, మంగలి బాల్‌రాజ్, విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతిక్రిష్ణారెడ్డి, దేవస్థానం మేనేజర్ నరేందర్, పూజారులు వాసుదేవ్‌చార్యులు, అనంత్ చార్యులు, శ్రీపాద్ పంతులు, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు అనంత్‌రెడ్డి, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు, నాయకులు ఆగిరెడ్డి, మంగలి యాదగిరి, విఠలయ్య, శ్రీనివాస్, గుడుపల్లి నర్సింహ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కావడి తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, నర్సింహ్మారెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్, బ్యాగరి నర్సింలు, దామరిగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్‌గుప్తా, అన్ని పార్టీల నాయకులు, గ్రామపెద్దలు, యువకులు, వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షా కిట్ల వాడకంపై గీత కార్మికులకు శిక్షణ

- ఎక్సైజ్, బిసి సంక్షేమశాఖల సంయుక్త ఆధ్వర్యంలో మాడ్గుల, ఇర్విన్‌లో శిక్షణా కార్యక్రమం
- దగ్గరుండి పర్యవేక్షించిన ఆమనగల్లు ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్, అధికారులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 29): కల్లుగీతాకు తాటి, ఈత చెట్లు ఎక్కే గీతాకార్మికులు ప్రమాదాల బారిన పడకుండ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన గీతాకార్మికులకు పంపిణీ చేస్తున్న కాటమయ్య రక్షా కిట్ల వాడకంపై బుధవారం మాడ్గుల , ఇర్విన్ గ్రామాల్లో ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్, బిసి సంక్షేమశాఖ అధికారి మాధవరెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా అధికారులు కాటమయ్య రక్షా కిట్ల వాడకంపై గీతాకార్మికులకు క్షుణ్ణంగా వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్ మాట్లాడుతూ ఈనెల 30న మాడ్గుల మండలం నాగిల్లలో గీతాకార్మికులకు కాటమయ్య రక్షా కిట్ల వాడకంపై శిఓణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్‌శాఖ, బిసి సంక్షేమశాఖల ఆధ్వర్యంలో వృత్తి లైసెన్స్‌లు కలిగివుండి కల్లుగీతా సొసైటీలలో సభ్యత్వం కలిగిన గీతాకార్మికులకు కాటమయ్య రక్షా కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఆమనగలు సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల్లో రెండో విడతగా 280 కాటమయ్య రక్షణ కిట్ల ను అమంగల్ ఎక్సైజ్ స్టేషన్ కి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కాటమయ్య రక్షా కిట్లపై మూడురోజులుగా 200 మందికి శిక్షణ ఇవ్వటం జరిగిందని ఆయన వివరించారు. ప్రభుత్వం మంజూరుచేస్తున్న ఈ కిట్ల వల్ల గీతాకార్మికులకు ప్రాణహాని జరగకుండ, అంగవైకల్యం జరగకుండా కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్.ఐ కృష్ణప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుళ్ళు బాబు, బాలస్వామి, ఆయా గ్రామాల గౌడ సంఘం నాయకులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నేదునూర్ మోడల్ స్కూల్ కళాశాలలో విజయోత్సవం



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 29): వావ్ ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్ షిప్ లో రాష్ట్రంలోనే నేదునూర్ మోడల్ స్కూల్ కళాశాల కు ద్వితీయ బహుమతిని పొందడంతో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు మంగళవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రదానం చేయడంతోఈ ఆనందాన్ని విద్యార్థులంతా బుధవారం ఉదయం పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహంగా జరుపుకున్నారు.వ్యక్తిగత విభాగంలో రాష్ట్రంలోనే ప్రథమ బహుమతి పొందిన ఆనేగౌని దిలీప్ కుమార్ కు అభినందనలు తెలిపారు.ఈ స్ఫూర్తి తో వచ్చే సంవత్సరం రెట్టింపు ఉత్సాహంతో పాల్గొనాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ఇంటి పరిసరాలలో కూడా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.కాలుష్యరహితంగా మార్చాలని,భూతాపాన్ని తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజం అందించడం కోసం మనమందరం ఇప్పటి నుండి కృషి చేయాలని ప్రిన్సిపల్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస చారి ,కుముదిని ,పరమేశ్ రమణ, వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

- పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- నోముల గ్రామశాఖ అద్యక్షుడు పాశం వెంకటేష్ గౌడ్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 29) : సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని నోముల గ్రామానికి చెందిన చిమనమోని రాణికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన రూ.40వేలు విలువ గల చెక్కును బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామశాఖ అద్యక్షుడు పాశం వెంకటేష్ గౌడ్‌తో కలిసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లాటి జంగయ్య, మోకిళ్ల ఉపేందర్ రెడ్డి, గంట కృష్ణ, కందకట్ల జైపాల్ రెడ్డి, పల్లాటి భాస్కర్, కసరమోని రాజేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖేలోభారత్ క్రీడోత్సవ్




మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి29):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తుక్కుగుడ నగర శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఖేలో భారత్ క్రీడోత్సవ్ -2025 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జాయింట్ కలక్టర్ బిఎస్‌వివిఎస్ మూర్తి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఆటల పట్ల ఆసక్తి పెంచుకోవాలి తెలియజేసారు. ఆటల పోటి అనంతరం ఆటల్లో పాల్గొన్న విజేతలుగా నిలిచినవారికి బహుమతులు అందజేసారు.ఈ కర్యక్రమంలో రాష్ట్రా లా ఫోరమ్ కన్వీనర్ సాయి చరణ్ ,విశాల్ సంజీవన డైరక్టర్ కిరణ్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుణవంత్ ,ఖేల్ ఉత్సవ్ కన్వీనర్ వెంకటరమణ , అఖిల్, మహేష్ ,శంకర్ ,సోను,వరుణ్,త్రిశుల్ తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం ప్రమాదకరం నిదానమే ప్రధానం...

● హెల్మెట్ ధరించి ప్రయాణించండి ● నవాబుపేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ ● జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు



నవాబ్ పేట్, మేజర్ న్యూస్ (జనవరి 29): మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా ప్రజలలో చైతన్యం కల్పించడం కోసం బుధవారం నవాబుపేట్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అరుణ్ కుమార్ మాట్లాడుతూ... అతి వేగంగా ప్రయాణించడం అత్యంత ప్రమాదకరమని నిదానమే ప్రధానమని అన్నారు. మితిమీరిన వేగంతో ప్రయాణించటం వల్ల ఎదురుగా వచ్చిన వాహనాలను ఢీకొట్టడంతో ఎంతో ప్రాణానిష్టం జరుగుతుందని తెలిపారు. వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు నిదానముతో జాగ్రత్తగా చేరవలసిన గమ్య స్థలానికి చేరాలని తెలిపారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. హెల్మెట్ ధరించడం అనేది తలపై ప్రమాదం యొక్క ప్రభావాన్ని తగ్గించడానికి సహాయపడుతుందని తెలిపారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు ప్రమాదానికి గురైతే తలకి తగిలిన గాయాలు ప్రాణాంతకంగా ఉండవచ్చు అన్నారు. హెల్మెట్ ధరించకుండా ప్రమాదానికి గురైతే, అది బాహ్య, అంతర్గత మెదడు గాయాలను కలిగించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం వల్ల యాక్సిడెంట్ తగ్గడంతో పాటు తనకు తగిలిన గాయాల ద్వారా ప్రాణప్రస్థితి నుండి రక్షించుకునే అవకాశం ఉందన్నరు. అతివేగంతో వెళ్లి ప్రాణాలు కోల్పోవడం కంటే నిదానంగా ప్రయాణించి తమ కుటుంబాలను శోకసముద్రంలో ముంచ కుండా చూసుకోవలసిన భారం అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ల సేవలు అమూల్యమైనవి...

● పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి.

మేడిపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 29): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో సీనియర్ సిటిజెన్స్ చేస్తున్న సేవలు, వారి సలహాలు, సూచనలు అమూల్యమైనవని నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు పీ.నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధిగా మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. వృద్ధులు తమ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నో సంవత్సలుగా ఎదురుచూస్తున్న శాశ్వత భవనం కల త్వరలోనే నెరవేరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందులో భాగంగా పాలక మండలి సుమారు రూ.30లక్షలతో తీర్మాణం చేయడం జరిగిందని త్వరలోనే నిర్మాణానికి



మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం.

వలసిన భారం అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అవసరమైన కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలకు సేవ చేసే అవకాశం కలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ సీనియర్ సిటిజెన్ భవన నిర్మాణానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ మేయర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు నరేందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి...

● జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి
● రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 29):ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో మహావీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వికారాబాద్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలో రోడ్డు ప్రమాదాల బారిన పడి సంవత్సరానికి దాదాపు రెండు లక్షల మంది ప్రాణాల్ని కోల్పోతున్నారని, దీని ప్రభావం ఆయా కుటుంబాల పైనే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా ఎంతో ప్రభావం చూపుతుందని, ఈ రోడ్డు ప్రమాదాలని తగ్గించవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ప్రమాదాలు ఎప్పుడైనా ఎవరికైనా జరగవచ్చునని నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని సూచించారు. ముఖ్యంగా 2 వీలర్ వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఫోర్ వీలర్ వాహనదారులు ఖచ్చితంగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. పాదచారులు రోడ్డు కుడి వైపు వెంబడి అజాగ్రత్తగా నడవకుండా ఎల్లప్పుడూ ఎడమవైపు నడవడంతో పాటు వాహనాల రాకపోకడలను గమనిస్తూ జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు తమ తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని రోడ్లపై అప్రమత్తంగా, అతిజాగ్రత్తగా వాహనాలు నడపాలని పేర్కొన్నారు. రోడ్ల పైన వెళ్లే ఇతరుల భద్రత కూడా మన బాధ్యతగా భావించాలని, క్షణం ఏమరపాటు కూడా ఎంతో నష్టం చేకూర్చే ప్రమాదానికి, ప్రాణనష్టానికి దారితీస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నెల రోజులపాటు నిర్వహించామని తెలిపారు. రానున్న కాలంలో మన వికారాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలని వీలైనంత తగ్గించడమే తమ లక్ష్యమని, సామూహికంగా కృషి చేస్తే దీనిని కచ్చితంగా సాధించగలమని, కావున ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్టీఏ మెంబర్ జాఫర్ మాట్లాడుతూ..... సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని కళ్ళ యొక్క



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీఏ వెంకట్ రెడ్డి.

ప్రాధాన్యతని వివరించారు. అలాగే నిర్లక్ష్యం కారణంగానే అనేకమంది రోడ్డుపై మరణిస్తున్నారని, ఇది ఎంతో బాధాకరమైన విషయమన్నారు. ఏది కోల్పోయిన తిరిగి పొందగలం కానీ ప్రాణమే పోతే ఏం పొందలేము ఏది సాధించలేము అని అన్నారు. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటిస్తూనే రెగ్యులర్ గా హెల్త్ చెకప్ లు చేయించుకుంటూ ఉండాలని, మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపైకి వాహనాలు తీసుకురాకూడదని తెలిపారు. రోడ్డు భద్రతలు పాటించడం వల్ల సమాధానం నివారించవచ్చునని కావున మనం నిర్లక్ష్యం విడిచి అందరం కలిసి బాధ్యతగా వ్యవహరిద్దాం అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలు, స్కూల్ బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు ,రవాణా వాహన డ్రైవర్లు సుమారు 100 మందికి పైన పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు.

రవాణా శాఖ తరపున ఉచితంగా కళ్లద్దాల పంపిణీ జరుగుతుందని ఆర్టీవో వెంకట రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ జోసెఫ్ హోల్ట్,అసిస్టెంట్ ఎంవిఐలు కిషోర్, శ్రీలక్ష్మి, వరుణ్ కుమార్ ,ఏఓ రజని, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ యాదవ్, కానిస్టేబుల్స్ రాఘవేంద్ర ,ప్రియాంక గౌడ్, రవాణా శాఖ మినిస్ట్రియల్ స్టాప్ మరియు సిబ్బంది, మహావీర్ ఇన్స్టిట్యూట్ వైద్య బృందం, డ్రైవర్లు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### విధినిర్వహణలో ఉన్న పంచాయతీ కార్యదర్శిపై

## దుర్భాషలాడిన ఇద్దరు వ్యక్తులు రిమాండ్

మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 29): మోమిన్ పే ట్ జనవరి29 మేజర్ న్యూస్ విధి నిర్వహణలో ఉన్న పంచాయతీ కార్యదర్శిని దుర్భాషలాడిన ఇద్దరు వ్యక్తులను రిమాండ్ చేసిన సంఘటన మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇందిరాను విధి నిర్వహణలో ఉండగా ప్రకృతి వనం నర్సరీ స్థలం విషయంలో మల్లారెడ్డి గూడెంగ్రామానికి చెందిన విజయ భాస్కర్ రెడ్డి (58) టేకులపల్లి గ్రామానికి చెందిన నీరడి మాణిక్యం (59)లు దుర్భాషలాడినారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఇందిరా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ అరవింద్ తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కులు

### అందజేసిన కాంగ్రెస్ నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 29): హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పేద ప్రజలకు సీఎం సహానిది చెక్కులు కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి సహకారాలతో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప, దౌల్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓలిగిరి మహిపాల్ అందజేశారు. సుమారు ఐదు మంది కి రెండు లక్షల 6500 రూపాయల చెక్కులు అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు సీఎం సహాయనిధి పేదలకు వారం అన్నారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కలిగిరి మైపాల్ సూరారం సాయిలు మాలే అంజి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం దుద్యాల మండల అధ్యక్షుడి ఎన్నిక



కొడంగల్, జనవరి 29 (మేజర్‌న్యూస్): ముదిరాజ్ సంఘం దుద్యాల మండల అధ్యక్షుడిగా రవికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు తలారి శేఖర్ ఆధ్వర్యంలో బుధవారం కొడంగల్‌లో రవికుమార్‌ను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కూరవెంకటయ్య మాట్లాడుతూ ముదిరాజ్ సోదరులకు ఎల్లవేళాల అండగా ఉంటానని తెలిపారు. ముదిరాజ్‌లు ఐక్యమత్యంగా ఉంటూ అన్నీ రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్‌కుమార్, శేఖర్, సాయిలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్థులు

బొంరాస్‌పేట్, జనవరి 29 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని ఎంపిక చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడం హర్షనీయమని గ్రామస్థులు అన్నారు. బుధవారం గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నర్సింహా, మాజీ సర్పంచ్ బాబయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, రాజు, శ్రీను, శివ, రాములు, సురేశ్ పాల్గొన్నారు.

# రైతుబంధు ద్వారా దుర్వినియోగమైన ప్రజాధనాన్ని ప్రభుత్వం రికవరీ చేయాలి

- నల్లజెర్వు శివారులో అధికారుల తప్పిదం వల్ల కేవలం 34 గుంటల భూమిని బదులుగా ధరిణీలో 34 ఎకరాలుగా నమోదు
- 2019 నుండి 2023 సంవత్సరం వరకు రైతుబంధు ద్వారా లక్షల రూపాయలు కాజేసిన అక్రమార్కులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేశాము
- ప్రజాధనాన్ని రికవరీకి జిల్లా కలెక్టర్ ఆదేశిస్తే మండల అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు : కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 29): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామశివారులోని సర్వే నెంబర్ 121 ఆ నందు ఓ మహిళా రైతుకు కేవలం 34 గుంటల పట్టాభూమి ఉండగా అధికారుల తప్పిదం వల్ల ఆమె పేరిట 34 ఎకరాలుగా ధరిణిలో నమోదు కాబడినట్లు నల్లజెర్వు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్ తెలిపారు. ఇట్టి భూమికి 2019 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు గత ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా ప్రతి విడతకు లక్షా 70వేల పైచిలుకు రూపాయల చొప్పున సదరు రైతుఖాతాకు మొత్తంగా జమచేయడం జరిగిందని, దుర్వియోగమైన ప్రజాధనాన్ని వెంటనే రికవరీ చేసి ప్రభుత్వ ఖజానాకు జమచేసేలా చర్యలకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు నివేదించినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు బుధవారం నవీన్‌గౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన మహిళా రైతు పేరున ధరణిలో నమోదైన అధనపు భూవిస్తీర్ణంకు గత ప్రభుత్వం విడుదల చేసిన లక్షల రూపాయల నిధులు , వాస్తవంగా ఉండాల్సిన భూవిస్తీర్ణం వివరాలతో జిల్లా కలెక్టర్‌కు నివేదించిన వెంటనే ధరణిలో 34 గుంటలుగా మార్చి రైతుబంధు ద్వారా పొందిన అధనపు నిధుల రికవరీకి మండల అధికారులకు ఆదేశాలు జారీచేసినప్పటికి స్థానిక అధికారులు మాత్రం ఇప్పటివరకు ఒక్క నోటీసు జారీచేసి తదుపరి ఎలాంటి చర్యలు చేపట్టకుండ మౌనం వహిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నట్లు నవీన్‌గౌడ్ ఆరోపించారు. స్థానిక నాయకులతో కలిసి విషయాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించనున్నట్లు, అదేవిధంగా మరోమారు జిల్లా కలెక్టర్‌ను కలిసి మండల అధికారుల ఉదాసీనతను వివరించనున్నట్లు ఆయన తెలిపారు.

## బండి సంజయ్‌ను మంత్రి పదవి నుండి తొలగించాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 29) ప్రజా యుద్ధనౌక గద్దర్ పై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఆమనగల్లు పట్టణంలో గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ, బార్ అసోసియేషన్, జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దరన్న పై బండి సంజయ్ చేసిన వాక్యాలను వెనిక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీడిత, తాడిత ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసి ఏన్నో పాటలు పాడి ఉద్యమాలు చేసిన గద్దరన్న పై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సభబు కాదని నేడు యావత్ తెలంగాణ ప్రజలు గద్దర్ అభిమానులు దేశవ్యాప్తంగా నిరసన తెలియజేయడం జరుగుతుందన్నారు. తెలంగాణలో తన అట పాటలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు నిలిచిన ప్రజా యుద్ధ నౌక గద్దరన్న పై ఇట్లాంటి అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావని వారు వ్యాఖ్యానించారు. దేశంలో మత భావజాలంతో పాలిస్తున్న బిజెపి పరిపాలనపై వారు మండిపడ్డారు. రాజ్యాంగ విలువలతో రాజ్యాంగానికి లోబడి ఉద్యమాలు చేస్తున్న ఉద్యమకారులను అరెస్టులతో కేసులతో భయపెట్టి ఇట్లాంటి ప్రజల పక్షాన పోరాటం చేసిన గద్దరన్న పై బండి సంజయౌ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పే వరకు గద్దరన్న అభిమానులు తెలంగాణ ప్రజలు పోరాడుతునే ఉంటారని వారు తెలిపారు. కార్యక్రమంలో గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ లక్ష్మణ శర్మ, బార్ అసోసియేషన్ కౌన్సిలర్ అధ్యక్షులు మల్లెపల్లి జగన్, మాజీ అధ్యక్షులు ఇస్రాయేలు , జేఏసీ నాయకులు శివలింగం, పూలే అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షులు సుధాకర్, విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు రజితక్క,సాత్రి నర్సింహా, కేశమల్ల బిక్షపతి, జక్కగోపాల్, కొట్టే గారి శేఖర్, గార్లపాటి శీను, న్యాయవాది శేఖర్, ఎగిరిశెట్టి సత్యం, మాజీ సర్పంచ్ లు యాదయ్య, శంకర్, నాయకులు పుల్లయ్య, యాదయ్య, సురేష్, శ్రీను పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాళ్ళపై కేసు నమోదు

శంకర్పల్లి మేజర్ న్యూస్ (జనవరి 29)నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రెండు ఫంక్షన్ హాళ్లపై కేసు నమోదైన సంఘటన శంకరపల్లి మున్సిపల్ పరిధిలో చోటుచేసుకుంది. శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం శంకరపల్లి మున్సిపల్ పరిధిలోని మనీ గార్డెన్ ఫంక్షన్ హాల్, మోయల్ ఫంక్షన్ హాల్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రాత్రి 10 దాటిన తర్వాత ఫంక్షన్ హాల్ లో డీజే ద్వారా, సౌండ్ బాక్స్ ద్వారా పెద్ద పెద్ద శబ్దాలు చేసి ప్రజాజీవనానికి ఆటంకం కలిగే విధంగా అర్ధరాత్రి వరకు సౌండ్ పెట్టడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఇదివరకే డీజే నిర్వహించే వ్యక్తులు మరియు ఫంక్షన్ హాల్ యజమానులను పిలిచి చట్టం గురించి అవగాహన కల్పించామని, రాత్రి 10 దాటిన తర్వాత డీజేల ద్వారా శబ్దాలు వినబడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పినా, ఫంక్షన్ హాల్ యజమానులు మాత్రం అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మంగళవారం రోజున అర్ధరాత్రి మణి గార్డెన్ మరియు బోయన్ ఫంక్షన్ హాల్ లో డీజిల్ ద్వారా పెద్ద శబ్దాలు చేసినందుకు వాటిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇకపై రాత్రి పది తర్వాత సామాన్య ప్రజాజీవనానికి ఇబ్బందులు కలిగిస్తే ఫంక్షన్ హాల్ యజమాని మరియు డీజే యజమానులపై చర్యలు తప్పవని తెలిపారు.

# చేవెళ్ల కేంద్రంలో బీజేపీ జెండా ఆవిష్కరణ



షాబాద్ మేజర్ న్యూస్ ( జనవరి 29 ) : చేవెళ్ల అతిపెద్ద బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి షాబాద్ మండల కేంద్రం నుండి జిల్లా కౌన్సిల్ సతీష్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు కిరణ్ జిల్లా యువ మోర్చా అధికార ప్రతినిధి మహేందర్ శక్తీ ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్యకర్తలు చెవెళ్ళ కి తరలి వెళ్లడం జరిగింది,కార్యక్రమంలో సురేష్.కృష్ణ చారి,ప్రశాంత్,రాకేష్,విఠల్,గుంటుక రవీందర్,తెలుగు విజయ్,అనంతం .మల్లేష్ జగదీష్ శివ రెడ్డి.అశోక్.నరేందర్ రెడ్డి.శివరాజ్,వినయ్,లంబడి రాజు,ప్రశాంత్,అశోక్,జాంగా రెడ్డి, లు పాల్గొన్నారు

# బీజేపీ మండల అధ్యక్షుడిగా గడ్డమీది రాజు



జిల్లేడు చౌదరి గూడ,జనవరి29(మేజర్ న్యూస్): బీజేపీ జిల్లేడు చౌదరి గూడ మండల అధ్యక్షుడిగా ఎదిర గ్రామానికి గడ్డమీది రాజు నియమితులై నారు. ఈ మేరకు రాష్ట్ర కార్యాలయంలో ఇటీవల జరిగిన సమావేశంలో బూత్ కమిటీల అధ్యక్షులు, క్రియాశీల సభ్యుల అభిప్రాయం మేరకు నియామకం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మండలంలో బీజేపీ పటిష్టా నికి కృషి చేస్తానని అన్నారు. తనకు బాధ్యతలు అప్పగించినందుకు పాలమూరు ఎంపీ డీకే అరుణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి,శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, బూత్ కమిటీల అధ్యక్షులకు కృతజ్ఞతలు చెప్పారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ని కలిసిన రాచమల్ల సురేష్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 29) : దుబాయ్ పర్యటన ముగించుకొని తిరిగి వచ్చిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాచమల్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాచమల్ల సురేష్ మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిరంతరం కృషి చేస్తారని ఆయన కొనియాడారు.

# విద్యార్థి దశలోనే భవిష్యత్‌ను నిర్మించుకోవాలి

## స్టేట్ జాయింట్ సెక్రటరీ కందడి శ్రీరామ్



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 29):విద్యార్థి దశలోనే భవిష్యత్ నిర్మించుకోవాలనిస్టేట్ జాయింట్ సెక్రటరీ కందడి శ్రీరామ్ అన్నారు. భారతీయ విద్యార్థి పరిషత్ కందుకూరు శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఖేలో భారత్ లో భాగంగా బుధవారం కందుకూరు మండల కేంద్రంలోని క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎబివిపి స్టేట్ జాయింట్ సెక్రటరీ కందడి శ్రీరామ్ పాల్గొని మాట్లాడుతూ... యువత దేశానికి పట్టుకొమ్మలని వారు చెడుదారిలో నడుస్తే దేశానికి ముప్పు జరుగుతుందని సాధారణ విద్యార్థులు మత్తుకు బానిసలు అవుతున్నారని, డ్రగ్ మాఫియా నుండి విముక్తి పొందాలని విద్యార్థి జీవితాన్ని జాగ్రత్తగా వినియోగించుకోవాలని అన్నారు. .. కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీపీ మంథ జ్యోతి పాండు, ఏబీవీపీ విభాగ్ సంఘటన మంత్రి పృధ్వీజి,వీరపట్నం జిల్లా కన్వీనర్ శివ కృష్ణ, భారతీయ జనత పార్టీ మండల అద్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి , ఎబివిపి కందుకూరు నగర అధ్యక్షులు వెంకటేష్, ఏబీవీపీ కందుకూరు నగర కార్యదర్శి డిల్లీ భాను ప్రసాద్, నగర కందుకూరు టౌన్ జాయింట్ సెక్రటరీ జ్యోతీ ప్రసాద్,అమరేందర్ ఉపాధ్యక్షులు నరసింహ, కార్యకర్తలు దినేష్, అభిరామ్, జగన్, చందు, పూర్వ ఏబివిపి కార్యకర్తలు డిల్లి అనిల్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు కందుకూరు మండల కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు 15 పాఠశాలలా పాల్గొన్నాయి.

## పెద్దమ్మ గుడికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే సబితా రెడ్డికి వినతి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 29): కందుకూరు మండలం కొత్తగూడ గ్రామంలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో విన్నవించారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన గుడికి స్థలం కేటా యిస్తే గుడి నిర్మాణం చేపడతామని సబితా రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా రెవిన్యూ శాఖ అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కలిసిన వారిలో సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్టల శేఖర్, నర్సింహ, యాదయ్య,సత్తయ్య,సత్యనారాయణ,శేఖర్,నరేందర్,సురేష్,బొక్క వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాల బంటిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### -మాల మహానాడు జిల్లా అధ్యక్షులు భీమ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 29): నల్గొండ జిల్లా సూర్యపేట పట్టణ కేంద్రంలోని మాల సామాజిక వర్గానికి చెందిన మాల బంటి(వడ్లకొండ కృష్ణ)ని కుల అహంకార హత్యను మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు భీమ్ మాట్లాడుతూ....స్వాతంత్ర్యం వచ్చి 76ఏళ్లు అవుతున్న భారతదేశంలో కుల అహంకార హత్యలు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర కులరహిత సమాజాన్ని నిర్మించడంలో విఫలమైందన్నారు.గత కొంతకాలంగా రాష్ట్రవ్యాప్తంగా మాలలపై దాడులు పెరిగిపోతున్నాయని, మాల సామాజిక వర్గానికి చెందిన కవులు, మేధావులు, ఉద్యమకారులపై పాటల, రచనల, మాటలతో దాడులు జరుగుతున్నాయన్నారు. సమాజం ముందు మాల సమాజాన్ని దోషులుగా చిత్రీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా మాల సమాజం మేల్కొని ఆస్థిత్వ పోరాటానికి సిద్ధంగా కావాలని కోరారు.

# పేదలకు ఆశా దీపం సీఎం సహాయ నిధి

- తోటకూర వజ్రేష్ యాదవ్, బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్



చెక్కులను అందజేసుతన్న వజ్రేష్ యాదవ్

షామిర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 29)ః ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. బుధవారం మేడ్చల్, షామీర్‌పేట్, కీసర, మూడు చింతలపల్లి, మేడిపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... ప్రభుత్వబీసంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగంచేసుకోవాలని, స్థానిక నాయకులు ప్రతీ ఒక్కరికీ ఈ పథకాలు అందేలా చూడాలని సూచించారు.

**చెక్కులు అందుకున్న లబ్ధిదారులు:** సాకారబోయిన రాంబాబు – గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ రూ. 37,500, హేమంత్ రెడ్డి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ రూ. 60,000, ఎక్కలుదేవి ముత్యాలు అలియాబాద్ గ్రామం, షామీర్‌పేట్ మండలం రూ. 30,000, రమేష్ కొల్తూరు గ్రామం, మూడు చింతలపల్లి మండలం రూ. 47,000, పద్మ షామీర్‌పేట్ గ్రామం, షామీర్‌పేట్ మండలం రూ. 60,000, టి.మురళి షామీర్‌పేట్ గ్రామం, షామీర్‌పేట్ మండలం రూ. 60,000, రేపల్లి హనుమాన్ కీసర గ్రామం రూ. 60,000; ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మహేందర్ యాదవ్, షామీర్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్, తాడూరి నరసింహులు, దామోదర్ రెడ్డి, రవీందర్ యాదవ్, రామిడి శశిధర్ రెడ్డి, కొండ నర్సింహులు, తిరుపతిరెడ్డి, కీసర భానుచందర్, శ్రీకాంత్ గౌడ్, యూసుఫ్, మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే వేసవికి విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు...

- పనులను త్వరగా పూర్తి చేయాలి
- విద్యుత్ శాఖ చీఫ్ ఇంజినీరు ఆనంద్



సమావేశంలో మాట్లాడుతున్న విద్యుత్ శాఖ చీఫ్ ఇంజినీరు ఆనంద్.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి 29)ఃరోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండుకు అనుగుణంగా వచ్చే వేసవిలో వినియోగదారులకి నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్తు అందించడంలో భాగంగా దక్షిణ మండల విద్యుత్తు పంపిణి సంస్థ అనేక అభివృద్ధి పనులను చేపట్టింది. ఈ కార్యక్రమం లో చేపట్టిన పనుల పర్యవేక్షణలో భాగంగా విద్యుత్ శాఖ చీఫ్ ఇంజినీరు ఆనంద్ బుధవారం వికారాబాద్ విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సంస్ట 2024 లో చేపట్టిన పిటిఆర్/డిటిఆర్ ల సామర్థ్యం పెంపు,కొత్త లైన్స్ విస్తరణ,దెబ్బతిన్న పోల్స్ సరిచేయడం,ఎర్తింగ్ లోపాలను సరిచేయడం వంటి అనేక పునరుద్ధరణ చర్యలు చేపట్టడం వలన గతం తో పోలిస్తే మీటర్ల లో తలెత్తే సాంకేతిక సమస్యలు గణనీయంగా తగ్గు ముఖం పట్టాయని తెలిపారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం లో ఈ లోపాన్ని పూర్తిగా అధిగమించి మరింత మెరుగైన విద్యుత్ సరఫరాను అందజేస్తామని ఆయన తెలిపారు. వినియోగదారులు సైతం తమ గృహాల్లో, వాణిజ్య సముదాయాల్లో కనెక్టెడ్ లోడ్ కు తగ్గట్టు ఇంటర్నల్ వైరింగ్, ఎర్తింగ్, జాయింట్లు లేని వైర్లు మరియు ఎంసీబీలు ఏర్పాటు వంటి భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే విద్యుత్తు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1912 సేవలను జిహెచ్ఎంసితో పాటు రూరల్ ఏరియా కు కూడా అందుబాటులోకి తెచ్చారని వినియోగదారులు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్ష సమావేశంలో వికారాబాద్ ఎస్ఈ లీలావతి, వికారాబాద్, పరిగి,తాండూరు మరియు కొడంగల్ విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమవళి పాటించాలి

- బషీరాబాద్ ఎస్సై శంకర్




ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శంకర్.

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (జనవరి 29):ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమవళి పాటించాలని బషీరాబాద్ ఎస్సై శంకర్ తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాలు లో భాగంగా బషీరాబాద్ మండలం పరిధిలోని గొర్టిక కుర్దు కూడలి సమీపంలో ఆయన రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారిని అభినందించాలన్నారు. హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధిస్తామన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# షీ టీంతో మహిళలకు భద్రత : షీ టీం ఇన్చార్జి ఎస్ఐ శ్రీనివాస్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 29)ః షీ టీంతో మహిళలకు ఎంతో భద్రత కలుగుతుందని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం పేట్ బషీరాబాద్ డివిజన్ శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో షీ టీంపై ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. షీ టీం అంటే ఏమిటి, అది ఎలా పనిచేస్తుంది, మహిళలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ద్వారా వేధింపులు, బాల కార్మికుల వేధింపులు, బాల్య వివాహాలు, సైబర్ టీం గురించి వివరించారు.

ప్రభుత్వం మహిళలకు పూర్తి భద్రత ఇవ్వాలనే ఉద్దేశంతోనే షీ టీం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. షీ టీంను ఎలా సంప్రదించాలనే విషయాలను, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి కాల్ చేయాలని లేదా నేరుగా కార్యాలయంలో సంప్రదించవచ్చని ఆయన అన్నారు. ఫిర్యాదుదారుల వివరాలు కచ్చితంగా రహస్యంగా ఉంటాయని, మహిళల రక్షణ కోసమే ఎల్లవేళలా షీ టీం అందుబాటులో ఉంటుందని, ఎవరైనా వేధింపులకు గురైతే నిశ్శబ్దంగా ఉంటూ బాధపడకూడదని, ఆపదలో ఉన్న లకు సహాయం అందించేందుకే షీ టీం ఉందని భరోసా ఇచ్చారు. సుమారు 150 మంది బాలురకు, 200 మంది మహిళలకు షీ టీంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీం ఇన్చార్జ్ తుల్జారాం, కానిస్టేబుళ్లు వెంకటేష్, రాజేష్, అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయులు, బాలురు, మహిళలు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా నిరుద్యోగులకు బంపర్ జాబ్ మేళా

- జనవరి 31న అల్వాల్ ఐటీఐలో
- జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యం.రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 29)ః మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకుల కోసం జనవరి 31, 2025 (శుక్రవారం) ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అల్వాల్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల, సిద్దిపేట్ రోడ్, గణేశ్ ఆలయం సమీపంలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. కెవెల్ గ్రూప్ సంస్థ వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను నియమించుకోనుంది. అందులో వేర్‌హౌస్ అసోసియేట్ (జీతం: రూ. 16,000–రూ. 20,000), సెక్యూరిటీ సూపర్‌వైజర్ (జీతం: రూ. 19,000'), రిసెప్షనిస్టు (జీతం: రూ. 25,000') వంటి పోస్టులు ఉన్నాయి. అర్హతలు: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకున్నవారు, తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల పరిజ్ఞానం కలిగిన వారు. ఆసక్తి గల అభ్యర్థులు www.nic.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకొని, కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధుల ద్వారా జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావచ్చు. మరిన్ని వివరాలకు 9866465024, 7386809422 నంబర్లను సంప్రదించవచ్చు. ఈ జాబ్ మేళా గురించి జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి యం. రాధిక ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## సామాజిక ఉద్యమ శిఖరానికి గౌరవం

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగను సన్మానించిన బీజేపీ నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి




మందకృష్ణ మాదిగను సన్మానిస్తున్న దృశ్యం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 29)ః పద్మశ్రీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగను బిజెవైఎం రూరల్ జిల్లా అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డి తో కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్దాలుగా ఎస్సీలలో అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ లభించడం గర్వకారణం అని అన్నారు. అలాగే బీజెవైఎం రూరల్ జిల్లా అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డి మాట్లాడుతూ,ఆరోగ్యశ్రీ, వికలాంగుల, వితంతు, వృద్ధాప్య పింఛన్ల కోసం నిస్వార్థంగా పోరాడిన ఉద్యమకారుడికి ఈ గౌరవం తగిన గుర్తింపు అందించింది అని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రూరల్ అధ్యక్షుడు కరుణాకర్,ఎల్లం లక్ష్మన్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి : రాచకొండ సిపి సుధీర్‌బాబు




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 29):

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని రాచకొండ సిపి సుధీర్‌బాబు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏస్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో రోడ్డు భద్రత మాసం–2025లో భాగంగా నిర్వహించిన రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమానికి సిపి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే సమయంలో ఇంటి వద్ద కుటుంబసభ్యులు తమ కోసం ఎదురుచూస్తారని గుర్తించుకుని ముందుకు సాగాలని, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసి తమ విలువైన ప్రాణబూలను తీసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, ఏస్ యాజమన్యం, విద్యార్థులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# 10.22 ఎకరాల భూమికి ఎసరు...!

**● గగన్ రెడ్డి ఎవరు..? ● రైతుల ప్రమేయం లేకుండా రిజిస్టర్ చేసిన డిటి..! ● భూ అక్రమార్కులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్**



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 29)ః భూ అక్రమార్కులకు అధికారులు సహకరిస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు మండల పరిధిలోని చన్గోముల్ గ్రామ సర్వేనెంబర్ 496 లో గల 10.22 ఎకరాల భూమిని రైతులు గఫార్ ఖాన్ ఇస్మాయిల్ ఇమ్రాన్ ఖాన్ నూర్జహాన్ అంగడిచిట్టంపల్లి రైతులు మలుగ అంజయ్య మలగ బుచ్చమ్మ మలగ మల్లేష్ లు తమ ప్రమేయం లేకుండా డిటి కిషోర్ హైదరాబాద్ వాసి అయిన గగన్ రెడ్డికి రిజిస్టర్ చేసినట్లు తెలిపారు. మండల పరిధిలోని అంగర్చటం పల్లి గేటు సమీపంలో రైతులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలు వెల్లడించారు గగన్ రెడ్డితో తమకు రైతులకు ఎలాంటి పరిచయం లేదన్నారు. భూ విక్రయాలు లావాదేవీలు అగ్రిమెంట్లు చేయలేదని ఫేక్ డాక్యుమెంట్తో మోసం చేశారని తెలిపారు. రైతులకు అనుమానం రాకుండా 10.22 ఎకరాల భూమిని 25 డాక్యుమెంట్లుగా చిత్రీకరించి రిజిస్టర్ చేశారని ఆరోపించారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్డిఓ ఎస్పి డిఎస్పి లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మాభూమి కాజేసి మాపైనే కేసులు పెట్టాడని మా పైన పెట్టిన కేసు ఎత్తివేస్తూ గగన్ రెడ్డి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులుకోరారు అనంతరం డిటిని వివరణ కోరగా రికార్డు సరిగా పరిశీలించని కారణంగా తప్పిదం జరిగిందని అన్నారు. తిరిగి రైతులకు భూములు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు షకీల్ యాదవ్ రెడ్డి రైస్ కాన్ ప్రవీణ్ కుమార్ చెన్నయ్య రైతులు తదితరులు రైతులకు అండగా వచ్చారు.

# అభివృద్ధి పనుల శంకుస్థాపనకు హాజరు కావాలని

## మంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 29) : రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి ఎంత దూరమైన వెళ్లి పోరాడుతానని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీలలో ఫిబ్రవరి 6 వ తేదీన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరు కావాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం మంత్రిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధిలో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వం నుంచి నియోజకవర్గానికి రావాల్సిన నిధులను తెప్పించుకొని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించారని వివరించారు.



మంత్రి శ్రీధర్‌బాబును ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మహేశ్వరం అభివృద్ధి

**● అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్, బిజెపి చౌకబారు విమర్శలు: షేక్ జహంగీర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 29):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక పథకాలు అందించి, అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బిఆర్ఎస్, బిజెపి నాయకులకు లేదని, జల్ పల్లి మున్సిపాలిటీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల చౌకబారు విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు చింతగింది నవీన్ గౌడ్, సయ్యద్ నవాజ్, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మాట్లాడుతూ. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయలేకనే ప్రజలు విసికిపోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి, అభివృద్ధి కోసం పని చేస్తుందని గుర్తు చేశారు. అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బిఆర్ఎస్, బిజెపి నాయకులకు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అత్యధిక గ్రామపంచాయతీలను అస్తగథం చేసుకుంటుందన్నారు. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కృషితో మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేలకోట్ల రూపాయలతో భారీ కంపెనీలను ఏర్పాటు చేసి, వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. రానున్న పంచాయితీ ఎన్నికలలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం నేర్పి, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజేపి మండల అధ్యక్షులుగా చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి



బిజేపి పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంలక్ష్మీకాంత్‌రెడ్డి



రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్ సభ్యులు సత్యనారాయణ

కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 29 ) : భారతీయ జనతా పార్టీ కొందుర్గు మండల నూతన అధ్యక్షులుగా చిట్టెంలక్ష్మీ కాంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజేపి రాష్ట్ర శాఖ ను ఎన్నకునట్లు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి ఈసరి సత్యనారాయణ మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీలో పనిచేసిన కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. కార్యకర్తలు నిరంతం పార్టీ శ్రేయస్సు కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. బిజేపి నాయకులు మాపై నమ్మకంతో బాద్యత అప్పగించినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా నడచుకుంటామని పేర్కోన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కొందుర్గు గడ్డపై స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజేపి పార్టీ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. పార్టీ అధిస్ఠానం సూచనల మెరకు నడుచుకుంటామని తెలిపారు. బిజేపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు.
పార్టీ పదవుల కోసం కాకుండా ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నిరంతరం పాటుపడతామని అన్నారు. పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, శ్రీవర్ధన్‌నెడ్డి, కమ్మరి భూపాలచారీ, మనోహర్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# అధికారులు బాధ్యతగా పని చేయాలి

**● జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి సుధీర్**



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ సుధీర్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 29)ః వికారాబాద్ మున్సిపల్ అధికారులు బాధ్యతగా పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి సుధీర్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్‌లో ప్రత్యేక అధికారి పాలన కొనసాగుతుందని అందుకు అధికారులు ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే కమీషనర్ జాకిర్ అహ్మద్‌కు తెలుపాలన్నారు. అధికారులు బాధ్యతగా పని చేసి మున్సిపల్‌కు మంచి పేరు తేవాలన్నారు. ముఖ్యంగా శానిటేషన్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని వారిని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వారిపై ఎవ్వరూ కూడా దురుసుగా ప్రవర్థించరాదన్నారు. పాలకవర్గం లేని లోటు ప్రజలకు అధికారులు తీర్చాలన్నారు. ఈ మున్సిపల్ కమీషనర్ జాకీర్ అహ్మద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వేనుగోపాల్, మేనేజర్ జాన్‌కృపాకర్, డిఈ రాకేష్‌రెడ్డి, ఏఈ అనిల్, ఎస్ఐ ఏసుదాసు, సెక్షన్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు.

# నీది గొప్ప మనసయ్యా నాయకుడా..!



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 29)ః బషీరాబాద్ మండలం నవాద్గి గ్రామానికి చెందిన డ్డపు.బల్లప్ప. వికలాంగుడు తన కూతురు వివాహం చేసి సంవత్సరం గడుస్తున్న కళ్యాణ లక్ష్మి రాకపోవడంతో కళ్యాణ లక్ష్మికీ సంబంధించినపత్రాలు పట్టుకొని తాసిల్దార్ కార్యాలయానికి వచ్చాడు. అటుగా వెళుతున్న బషీరాబాద్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, అక్కడ ఉన్న బాలప్పని గమనించి పలకరించాడు అంతే బాలప్ప సమస్య చెప్పాడు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తన చేతిలో ఉన్న పత్రాలను తీసుకొని తాసిల్దార్ కార్యాలయం లోపలికి వెళ్లి కళ్యాణ లక్ష్మి సంబంధించిన పత్రాలు అధికారులని చూయించి సమస్యకు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అధికారులను తెలిపారు. అనంతరం కార్యాలయం లోపలి నుంచి బయటికి వచ్చిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, బాలప్పతో నవ్వుతూ మాట్లాడుతూ త్వరలో చెక్కు వస్తుంది చెక్కు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇప్పియడం జరుగుతుందని చెప్పారు. తన కూతురు వివాహం జరిగి సంవత్సరం అవుతున్న కళ్యాణలక్ష్మి రాకపోవడంతో కార్యాలయం వచ్చి బాలప్పను చూసి పలకరించి త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కు అందుకుంటావు బాలప్ప అని ధైర్యం చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశాడు.

# రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 29)ః దోమ మండల కేద్రంలో బుధవారం నాడు రజక సంఘ నాయకులు రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. రజక సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ... కులవృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం సబ్సిడీ కార్పొరేషన్ నిధులు విడుదల చేసి ప్రభుత్వము వీరిని ఆదు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పుల వెయ్యి గొంతుకల కార్యక్రమన్ని విజయవంతం చేద్దాం

● మండల అంబేద్కర్ సంఘుల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 29)ః సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణ జరుపుకోవడం సమాజసమే అని తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా నీరుగారుస్తుందని వెంబడే వర్గీకరణ జరిపి రిజర్వేషన్ కల్పించడానికి మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని చౌడాపూర్ మండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ పిలుపునిచ్చారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, అంటరానితనంతో బాధపడుతున్న కులాలను షెడ్యూల్ కులాలుగా రాజ్యాంగంలో పొందుపరిచి షెడ్యూల్ కులాలలో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందాలని విద్యా,ఉపాధి,రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. అలాంటి రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ కులాలలోని ఒక కులానికి పరిమితమవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ కులాలలోని అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన అందాలనే సామాజిక న్యాయం కొరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నిరంతర పోరాటం చేశాడన్నారు. నిరంతర పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని చెప్పి సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని హైదరాబాదు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోస్గి కుమార్ కోరారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

● బీజేపీ మండల అధ్యక్షుడు సీహెచ్.నర్సిములు, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు బాబయ్యానాయుడు

బొంరాస్‌పేట్, జనవరి 29 (మేజర్ న్యూస్): ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు సీహెచ్.నర్సిములు డిమాండ్ చేశారు. బుధవారం బొంరాస్‌పేట్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు కాంగ్రెస్‌ను వెంటాడుతామన్నారు. అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను నట్టేటా ముంచారని ఆరోపించారు. జనవరి 26 అర్ధరాత్రి తర్వాత రైతు భరోసా డబ్బులు వేస్తామని చెప్పినా అమలుకు నోచుకోవడం లేదన్నారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.6వేలు, పెళ్లయిన ఆడపడుచులకు తులం బంగారం, రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ, మహిళలకు రూ.2500, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, కళాశాలలకు వెళ్లే విద్యార్థినిలకు స్కూటీలు ఎక్కడా అని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేదలపై విరుచుకుపడుతూ కేసీఆర్‌ను మించిన నియంతలా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు బాబయ్యానాయుడు, జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి జగదీశ్‌సాగర్, మండల ప్రధాన కార్యదర్శి ముకుంద్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ సాగర్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఆల్ ఇన్ వన్ గైడ్‌లు అందించిన ఎమ్మెల్యే ముబీన్

కొడంగల్, జనవరి 29 (మేజర్ న్యూస్): విద్యార్థులు లక్ష్య సాధనతో చదువుతూ రాబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఐఎం పార్టీ బహదూర్‌పూర ఎమ్మెల్యే ముబీన్ అన్నారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని ఎంఐఎం కార్యాలయంలో పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ ఆధ్వర్యంలో కార్పోరేటర్ ఖాదర్‌తో కలిసి పదో తరగతి ఉర్దూ మీడియం విద్యార్థినిలకు ఆల్ ఇన్ వన్ గైడ్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులు ఇష్టంతో చదువుతూ ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. పదో తరగతికే పరిమితం కాకుండా ఇంటర్, డిగ్రీతో పాటు ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్‌లు పంపిణీ చేస్తున్నామని, కానీ కొడంగల్‌లో మాత్రం పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసేందుకు అనుమతి ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. అదే విధంగా ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో ప్రస్తావిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు షేక్ రుమాన్, ఎండీ.సర్తాజ్‌హుసేన్, ఎండీ.సైఫన్, ఎండీ.అజహర్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.ముర్తజా, షేక్ అహ్మద్, ఎండీ.ఖాలీద్, ఎండీ.దానిష్, ఎండీ.రేహన్, ఎండీ.సమీర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినిలకు ఆల్ ఇన్ వన్ గైడ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముబీన్

# పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

● విద్యార్థులకు మరింత సహకారం అందిస్తాం

● బహదూర్ పుర ఎమ్మెల్యే మొహ్మద్ ముబిన్ వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 29)ః

పది పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని బహదూర్ పుర ఎమ్మెల్యే మొహమ్మద్ ముబిన్ పేర్కొన్నారు. విద్యార్థులకు మరింత సహకారం అందిస్తామని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలోని ప్రభుత్వ నెంబర్ 2 ఉర్దూ మీడియం స్కూల్ విద్యార్థులకు సాలర్ ఏ మిల్లత్ వారి సహకారంతో అల్ ఇన్ వన్ గైడ్ లను బుధవారం నాడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు భవిష్యత్తులో ముందడుగు వేయడం కోసం సహాయ సహకారాలు చేస్తామని ఆయన అన్నారు. మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులు ఎలాంటి వత్తిడ్లకు గురి కాకుండా ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఇక్కడ చదువుతున్న 190 మంది విద్యార్థులకు గైడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఐ. ఎం పార్టీకి చెందిన తాండూరు పట్టణ అధ్యక్షుడు ఆది,కార్యదర్శి బి.ఆర్ యూనిస్,కోశాధికారి సాబేర్,దారురు మండల అధ్యక్షుడు ఖురేషి తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గైడ్ లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే.

# మధ్యాహ్న భోజనంను

## పరిశీలించిన ఎంపీడీవో మహేష్ బాబు



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 29)ః బాస్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు మధ్యాహ్న భోజనాన్ని ఎంపిడిఓ మహేష్ బాబు పరిశీలించారు. అనంతరం ఏజెన్సీ వారితో మెనూ ప్రకారం తప్పకుండా నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. అంగన్వాడీ సెంటర్ లో రికార్డులను పరిశీలించి పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ప్రభుత్వం నుంచి అందిస్తున్న ప్రతి ఒక్కటి వారికి ఇవ్వవలసిందిగా సంబంధిత అంగన్వాడీ టీచర్లు ఆదేశించడం అయినది. విద్యార్థులు ఎంతమంది క్రమం తప్పకుండా వచ్చే వారి పేరు మాత్రమే రిజిస్టర్లో నమోదు చేసుకోవాల్సిందిగా రాని పిల్లల పేర్లు రిజిస్టర్లో నమోదు చేసినట్లయితే మీపై చర్యలు తీసుకొనబడతాయని తెలియజేశారు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న సీఎంఆర్ఎఫ్ చెక్కులు

● చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్



సీఎంఆర్ చెక్కును అందజేస్తున్న దృశ్యం.

చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 29)ః పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రోజు చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటపూర్ తండాలో లబ్ధిదారులు చిన్నబాయికి రూ.19 వేలు, విస్లావత్ లక్ష్మణ్కి రూ. 11 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వారి ఇంటికి వెళ్లి చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేదలకు మెరుగైన వైద్యం అందుతుంది అని కష్టాలలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్, పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిల్యా నాయక్,సీనియర్ నాయకులు రామారావు,నుర్య నాయక్,లాలూ, బాలరాజు, గుండ్య నాయక్, అనిల్, గోగ్య నాయక్, గ్రామ పెద్దలు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి

● పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 29)ః గుండాల గ్రామంలో మున్నూరు రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకొని పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి.ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబా నికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పి. ప్రభాకర్ రెడ్డి,జగన్నాథ్ రెడ్డి,రాచపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనకు అన్నివర్గాలు బ్రహ్మరథం పడుతున్నాయి

▶▶ ఇందిరమ్మ ప్రజాపాలనలో పైలెట్ ప్రాజెక్టులో ఎంపికైన సుద్ధపల్లి జి.పిలో 115 ఇందిరమ్మ ఇండ్లు, 225 రేషన్‌కార్డుల మంజూరు, సుద్ధపల్లి రెవెన్యూ శివారులోని రైతులందరి ఖాతాల్లో రైతుభరోసా, 19మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు జమచేసిన కాంగ్రెస్ సర్కార్

▶▶ లబ్ధిదారులకు అధికారులతో కలిసి ప్రొసిడింగులు అందజేసిన మాజీ సర్పంచ్, నాయకులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 29): ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను తూచా తప్పక అమలుచేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు అన్నివర్గాలు బ్రహ్మరథం పడుతున్నాయని సుద్ధపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత గ్యార నర్సింహ్మ అన్నారు. ఇందిరమ్మ ప్రజాపాలనలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద సుద్ధపల్లి గ్రామపంచాయతి ఎంపికకావడంతో తమ గ్రామానికి చెందిన 115మంది ఇండ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులు, పాత కార్డుల్లో చేర్పులకు సంబంధించి 225మందికి అప్రూవల్ లభించినట్లు తెలిపారు. అంతేగాకుండ భూమిలేని వ్యవసాయకూలీలు ప్రభుత్వ నిబంధనల మేరకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకంలో కనీసంగా 20రోజుల పనిదినాలు పూర్తిచేసుకున్న 19మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఒక్కొక్కరికి 6వేల రూపాయల చొప్పున, అదేవిధంగా సుద్ధపల్లి రెవెన్యూ శివారులోని రైతులందరికి రైతుభరోసా అమలుచేసిన తొలిరోజే రైతుభరోసా ద్వారా ఒక్కోరైతు ఖాతాలో ఎకరాకు 6వేల రూపాయల చొప్పున ప్రభుత్వం నిధులు జమచేయడం జరిగిందని గ్యార నర్సింహ్మ వివరించారు. ఈ మేరకు ఆయా పథకాల లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా జారీచేయబడ్డ ప్రొసిడింగులను పంచాయతి కార్యదర్శి అశోక్, యువజన కాంగ్రెస్ మండల మాజీ ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల శేఖర్‌గౌడ్, కారోబార్ గజ్జె నిర్మల, స్థానిక నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సుద్ధపల్లి గ్రామాన్ని ఇందిరమ్మ ప్రజాపాలనలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడానికి సహకరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, జిల్లా, మండల అధికారులందరికి గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్‌లు తూముల మోహన్ రావు, గ్యార యాదయ్య, గ్యార వెంకటయ్య,జనసమితి యువజన జిల్లా అధ్యక్షులు ఎటెల్లి శేఖర్‌యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల రామకృష్ణ, ఆశాకార్యకర్త డి.మమత, గ్రామస్థులు, నాయకులు గ్యార చంద్రయ్య, అంజయ్య, మహేష్, ఆంజనేయులు, అర్పణ, మల్లేష్, ఏర్పుల యాదయ్య, ప్రశాంత్, రమేష్, అనిల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడన్నల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

▶▶ గీతాకార్మికులకు అరకొరగా వృత్తి లైసెన్స్ జారీ చేసి చేతులు దులుపుకున్న గత ప్రభుత్వం

▶▶ కాంగ్రెస్ ప్రభుత్వం టిఎఫ్‌టి లైసెన్స్‌లతో పాటు కాటమయ్య రక్షా కిట్ల పంపిణీ : యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 29): కుటుంబపోషణకు కల్లుగీతకు వెళ్ళి ప్రమాదాలకు గురయ్యే గీతాకార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో ప్రమాదవశాత్తు తాటి, ఈతచెట్లపై నుండి కిందపడి మృతిచెందిన, గాయాలకు గురైన గీతాకార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన టిఎఫ్‌టి లైసెన్స్‌లను అరకొరగా జారీ చేసి చేతులు దులుపుకోగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి గీతాకార్మికుడికి వృత్తి లైసెన్స్‌తో పాటు కాటమయ్య రక్షా కిట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మాడ్గుల మండలం ఇర్విన్‌లో బుధవారం ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాయక్, బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గీతాకార్మికులకు కాటమయ్య రక్షా కిట్ల పై ఇచ్చిన శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక గౌడసంఘం, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి దళపతిగౌడ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షా కిట్లను సద్వినీయోగం చేసుకొని గీతావృత్తిదారులంతా ప్రమాదాల నుండి రక్షణ పొందాలని కోరారు. ప్రభుత్వం ద్వారా టిఎఫ్‌టి లైసెన్స్ కలిగివుండడంతో పాటు టిసిఎస్‌లో సభ్యత్వం కలిగిన గీతాకార్మికులకు మాత్రమే శిక్షణ ఇచ్చి కాటమయ్య కాట్లు పంపిణీ చేస్తున్నారని, నియోజకవర్గంలో గీతా కార్మికులందరికి వృత్తి లైసెన్స్‌తో పాటు కాటమయ్య రక్షా కిట్లు మంజూరయ్యేలా గౌడసంక్షేమ సంఘం, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మిగతా మండలాల మండల పార్టీ అధ్యక్షులతో కలిసి తో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల గీతాకార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

# సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు రైతులు నాయకుల పాలాభిషేకం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 29 )ఆమనగల్లు మండలంలోని పోలేపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు గ్రామం గా ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ మాజీఉపసర్పంచ్ దారెడ్డి అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పోలెపల్లి గ్రామంలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అదేవిధంగా పోలేపల్లి గేట్ నుండి మంగళకుంట తాండ వరకు 3.2 కిలోమీటర్ల రోడ్డును మంజూరు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వగ్గు బాల్ రామ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, నాయకులు, రైతులు కర్నాటి భగవాన్ రెడ్డి,కర్నాటి కృష్ణ రెడ్డి,కర్నాటి బుచ్చి రెడ్డి,జంగయ్య,జగ్ రామ్,శేఖర్,,గౌని శ్రీశైలం,విజయ్ రాథోడ్,కిషన్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దారెడ్డి అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షుడు శ్రీకాంత్, ఎన్ఎస్ యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, సోషల్ మీడియా ఇంచార్జి మహేష్, గ్రామస్థులు కొండల్, జగన్, దేవుల, రవి, ప్రేమలత, యాదమ్మ, కృష్ణారెడ్డి,, చిన్న జంగయ్య, జంగయ్య, ఈశ్వర్, శేఖర్ గౌడ్, అభిషేక్, ఈదమయ్యా, జక్కురామ్, కిషన్, దేవుల, పాడి రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి

## –మల్లారెడ్డి నిరహార దీక్షకు సంఘీభావం తెలిపిన నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 29): హైదరాబాద్–బీజాపూర్ రహదారి విస్తరణ పనులు చేపట్టాలని షాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన మల్లారెడ్డి చేపట్టిన నిరహార దీక్ష బుధవారం 4వ రోజుకు చేరింది. మల్లారెడ్డి దీక్షకు చేవెళ్లలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, గ్రామస్థులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.... హైదరాబాద్–బీజాపూర్ రహదారి పనులు చేపట్టకపోవడంతో ఎంతోమంది ప్రాణాలు పోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రాణాలు పోతున్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతినిత్యం రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగించాల్సి వస్తుందన్నారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలన్నారు. ఫిబ్రవరి 5వ తేది వరకు నిరహార దీక్ష చేసేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారని, షాబాద్ చౌరస్తాలో ఉన్న దీక్ష శిబిరాన్ని శంకర్‌పల్లి చౌరస్తాలోని పైలాన్ వద్దకు వచ్చేలా పోలీసులు అనుమతి ఇవ్వాలని కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో మద్దెల జంగయ్య, జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, గుత్తి మల్లేష్, అశ్విన్‌రెడ్డి, రాఘవేందర్, మద్దెల చింటు, రాఘవేందర్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, విఘ్నేశ్‌గౌడ్, దండు సత్తి, కిచ్చన్నగారి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, నవీన్, శేఖర్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహకుంభమేళాలో త్రివేణి సంఘాన్ని దర్శించుకున్న నార్సింగి కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 29) : మౌని అమావాస్యను పురస్కరించుకొని మహకుంభమేళా త్రివేణి సంఘ స్నానాలను నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆచరించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ.. మౌని అమావాస్య సందర్భంగా మహాకుంభమేళాలోని త్రివేణి సంగమం స్నానమాచరించడం మహాభాగ్యమన్నారు. దీంతో తమ జన్మ ధన్యమైందని కొల్లూరు ప్రభాకర్, సత్యనారాయణ యాదవ్, మహేందర్‌గౌడ్, కిరణ్ కుమార్, సునీల్, రాజ్, శివారెడ్డి, తిరుమలేష్, మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ ఉషారాణిని సన్మానించిన స్థానిక మహిళలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 29) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేశానని మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ఐదే ళ్ల కాలాన్ని తాను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు కృషి చేశానని వివరించారు. నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్‌గా పదవీ కాలం పూర్తయిన నేపథ్యంలో ఆమెను బుధవారం స్థానిక మహిళలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చొరవ చూపుతున్నట్లు తెలిపారు. అన్ని సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చొరవ చూపానని పేర్కొన్నారు. వార్డుకు ప్రత్యేకంగా నిధులు తెప్పించి అభివృద్ధి చేశానన్నారు. వార్డులో ప్రజలకు మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు ఇలా ఏది తీసుకున్నా అభివృద్ధికి పాటుపడినట్లు తెలిపారు. అధికారంతో సంబంధం లేకుండా ప్రజల కోసం అంకితమై పని చేస్తానని వివరించారు. అనంతరం స్థానికులు మాట్లాడుతూ.. మాజీ కౌన్సిలర్ ఉషారాణి పదవీ కాలం ఐదేళ్లలో ఎంతో సేవ చేశారని అన్నారు. ఉషారాణి లాంటి కౌన్సిలర్ తమ వార్డులో ఉండటంతో తమకు గర్వకారణమని చెప్పారు. తమకు ఎల్లకాలం ఉషారాణి ప్రజా ప్రతినిధిగా ఉండాలని ఆకాంక్షించారు.

# కుటుంబ సభ్యులు సహకరించినప్పుడే
# ఎంచుకున్న రంగంలో విజయాలు

- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



తల్లిదండ్రులు బోయపల్లి మల్లారెడ్డి లక్ష్మమ్మలను ఆశీర్వాదం తీసుకుంటున్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శైలజ దంపతులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 29) : ప్రతి వ్యక్తి తము ఎంచుకున్న రంగంలో రాణించాలి అంటే దానికి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో అవసరమని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ చైర్మన్‌గా ఐదేళ్ళు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడానికి తన కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని గుర్తు చేస్తు బుధవారం కొండల్ రెడ్డి తన భార్య శైలజతో కలసి తల్లిదండ్రులు బోయపల్లి మల్లారెడ్డి లక్ష్మమ్మలను, సోదరుడు బోయపల్లి సత్తిరెడ్డి తిర్మలతను సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తమ్ముడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, స్వప్నలను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను భహుకరించారు.

ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు వచ్చిన తనకు వెన్నుదన్నుగా నిలిచి ముందుకు నడిపించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ బంధాలను బలపర్చే విధంగా వ్యవహరిస్తూ తము ఎంచుకున్న రంగాలలో ముందుకు సాగాలని సూచించారు.



సోదరుడు బోయపల్లి సత్తిరెడ్డి తిర్మలతను సన్మానిస్తున మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శైలజ దంపతులు.



తల్లిదండ్రులు బోయపల్లి మల్లారెడ్డి లక్ష్మమ్మలను సన్మానిస్తున మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శైలజ దంపతులు.



తమ్ముడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి స్వప్నలను సన్మానిస్తున్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శైలజ దంపతులు.

# రాచకొండ పోలీసులు భారీ దాడి

- ఆస్తి దొంగలు, డ్రగ్ వ్యాపారులు అరెస్టు
- రూ.9.56 లక్షల విలువైన ఆస్తి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సిఐ ఎ. వెంకటయ్య



కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 29): రాచకొండ పోలీసులు మాదకద్రవ్యాల సరఫరా, ఆస్తి దొంగతనాలతో విస్తరిస్తున్న నేర ముఠాను కీసర పోలీసు స్టేషన్ పరిధిలో అదుపులోకి తీసుకుని గట్టి హెచ్చరిక ఇచ్చారు. కీసర పోలీసులు, సీసీఎస్ మల్కాజిగిరి బృందం సంయుక్తంగా నిర్వహించిన దాడిలో ముగ్గురు గంజాయి విక్రయదారులు, ముగ్గురు వినియోగదారులు అరెస్టయ్యారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి రోస్ గార్డెన్ వద్ద ఈ ఆపరేషన్ నిర్వహించగా, నిందితుల వద్ద నుంచి 1.25 కిలోల గంజాయి, 100 గ్రాముల బంగారం, 264 గ్రాముల వెండి, రూ.1 లక్ష నగదు, మొబైల్ ఫోన్లు, హొండా ఆక్టివా బైక్, దొంగతనాలకు ఉపయోగించిన సాధనాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ రూ.9.56 లక్షలు. అరెస్టయిన వారిలో ప్రధాన నిందితులు చెరుకుపల్లి శ్రీకాంత్, బేగరి వేను కుమార్ ఇప్పటికే అనేక నేరాల్లో పాల్పడ్డారు. మూడో నిందితుడు చంద్రగిరి సంపత్ నేరస్థులకు సహకరించేవాడు. శ్రీకాంత్ 2019లో దొంగతనాలు ప్రారంభించి, ఆపై డ్రగ్ పెడ్లింగ్ వైపు మళ్లాడు. ఇప్పటివరకు ఆరు ఆస్తి నేరాలు, నాలుగు డ్రగ్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. వేను కుమార్ గూగుల్‌లో పాంట్రీ బాయ్‌గా పనిచేసనప్పటికీ మాదకద్రవ్యాలకు బానిసై 31 దొంగతనాలు చేశాడు. మూడో నిందితుడు సంపత్ మొబైల్ షాప్ నడుపుతూ నేరస్తులకు మద్దతుగా నిలిచేవాడు.ఇక మిగిలిన ముగ్గురు గంజాయి వినియోగదారులు శ్రీకాంత్ వద్ద నుంచే మాదకద్రవ్యాలు కొనుగోలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. తమ అవసరానికి మళ్లీ అతనిని సంప్రదించడంతో పోలీసులు వారిని అడ్డంగా పట్టుకున్నారు. ఈ ఆపరేషన్‌ను రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐపీఎస్ ఆధ్వర్యంలో, డీసీపీ మల్కాజిగిరి జోన్ పి.వి. పద్మజ, ఐపీఎస్ పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తిచేశారు. కీసర ఇన్‌స్పెక్టర్ ఎ. వెంకటయ్య మీడియాకు బుధవారం వివరాలు వెల్లడించారు.



కీసర సిఐ వెంకటయ్య

# ఉప్పర్ పల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదానం

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 29)ః
తూము కుంట మున్సిపాలిటీ పరిధి లోని ఉప్పర్ పల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం అమ్మవారికి విశేష పూజ లు నిర్వహించడంతోపాటు, భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీనివాస్, కర్కపట్ల సతీష్, దాసరి బిక్షపతి లు వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని అందించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవారిని దర్శించుకున్న ప్రేమతో సమర్పించిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం దాతలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.



# మహిళా విభాగం ఆధ్వర్యంలో అన్నదానం

- అన్నం పరబ్రహ్మ స్వరూపం
- నాగారం మున్సిపల్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు




కీసర,మేజర్ న్యూస్:మౌని అమావాస్య నాడు అన్నప్రసాదం చేయడం ద్వారా కోటి జన్మల పుణ్య ఫలం దక్కుతుందని నాగారం మున్సిపల్ కార్పొరేషన్ ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం సభ్యురాలు పేర్కొన్నారు. మౌని అమావాస్య పురస్కరించుకుని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మహిళా విభాగం వారు మాట్లాడుతూ...వడ్డించే ప్రతి భోజనం ప్రార్థన, ప్రేమ సమర్పణ మరియు దైవిక సంబంధానికి వారధి. అందరం కలిసి, అన్నదానం ప్రాముఖ్యత అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని గౌరవిద్దాం మరియు ఈ పవిత్ర సమావేశాన్ని అందరికీ నిజమైన పరివర్తన కలిగించే అనుభూతిని అందజేయాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శివశంకర్. వెంకన్న. గట్టు సత్యనారాయణ. లింగ నాగేందర్. లింగ అమరేందర్. పులిగిల్ల రాజయ్య. ప్రసన్నకుమార్. వినయ్ కుమార్. మహిళా విభాగం. రజిత. సుజాత. జ్యోతి. రాణి. స్నేహ. లత. సీతా మహాలక్ష్మిలు పాల్గొన్నారు.





# బాకరాజు దివాకర్ రావు, వెంకన్నలపై పిర్యాదు

- క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ అవకతవకలపై దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు
- అవకతవకలపై విచారణ జరిపించాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 29) : మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని ఘనపూర్ గ్రామ పరిధిలో గల ప్రసిద్ధ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బాకరాజు దివాకర్ రావు, ఆలయ ఏఈఓ వెంకన్నాలపై సదరు గ్రామస్తులు దేవదాయ శాఖ కమిషనర్ కు మంగళవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గతంలో వెంకటేశ్వర స్వామి ఆలయ జాతరలో భక్తులు హుండీలో వేసిన డబ్బుల విషయంలో, ఆలయ భూములపై విచారణ జరిపించాలని గ్రామ ప్రజలు దేవదాయ శాఖ కమిషనర్ కు రాసిన ఫిర్యాదులో కోరారు. జాతర సమయంలో హుండీకి తాళం కానీ సీలు కానీ వేయలేదన్నారు. మూడు నెలలకు ఒకసారి హుండీని లెక్కించాల్సిన ఆలయ చైర్మన్ అందుకు విరుద్ధంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హుండీకి తాళం కానీ, సీలు కానీ వెయ్యకుంటే ఎంత ఆదాయం వచ్చిందో ఎలా తెలుస్తుందని వారు ప్రశ్నించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి హుండీని తెరిచి లెక్కించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీంతో పాటు సర్వేనెంబర్ 49లో ఉన్న 35 గుంటల స్థలం ఆలయానికి చెందిందని, ఈ స్థలానికి సరిహద్దులు నిర్ణయించాలని కోరారు. గతంలో ఉన్న ఆలయ చైర్మన్ రాపోలు శివరాం రెడ్డి హయాంలో ఆలయం అభివృద్ధి చేశారని, ప్రస్తుత చైర్మన్ దివాకర్ రావు ఆధ్వర్యంలో ఆలయం ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దేవాదాయశాఖ అధికారులు స్పందించి వెంటనే ఆలయ హుండీ విషయంలో విచారణ జరిపించి నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



To,
Office of the Commissioner Endowments Department,
Tilak Road Hyderabad.
Telangana -500001.

Date: 28|01|2025

From :
SHREE SHREE SHREE SHEKTRAGIRI VENKATESWARA SWAMY DEVASTHANAM, GHANPUR VILLAGE, GRAMAPANCHAYATI RAJA BOLLARAM, MEDCHAL MANDAL, MEDCHAL MALKAJGIRI DIST.

SUB. : COMPLAINT OF HUNDI AMOUNT IN JATHARA HELD ON 15/1/2025

Respected Sir,

We are Villagers of Ghanpur Village. We inform that the CHAIRMAN OF THE TEMPLE ( SSSSVSD , Ghanpur Village), BAKARAJU DIWAKAR RAO S/O. SUDHARASHAN RAO, R/o. Narayanaguda, Hyderabad. ENDOWMENT OFFICER - VENKANNA A. E.O. and Villagers, we are all present in the festival of JATHARA, Held on 15/1/2025. Situated at Ghanpur Village, Medchal Mandal, Medchal Malakjgiri Dist. 501401.

Whereas in Jathara there are Hundi's that without Lock or Sealed , The Villagers are asked to the Temple Authority without lock the Hundi's are presented here. If Any amount is misplaced then the who is responsible for it. The Villagers are requesting the authority to paint the temple , and no development seen in the past 25 years. The Villagers are request the Temple Authority every three months the hundi is opened and calculate the amount without intimation of the committee. The Festival is done without the Committee Members involvement. The Endowment land vide Survey 49, Extent : 35 guntas', which to belongs Temple of SSSSVSD, and it is occupied by the Third Party, and till now they not fixed the boundaries of the land. The villagers had already complaint so many times, but that the Temple Authority is not taken any action till now. The temple before 25 Years how is there till now the temple is as it is . The Ex- Chairman of the this temple i.e. Rapole Siva Rama Reddy had developed the Temple and all the villagers happily in that period.

After the asking the Villagers then the CHAIRMAN i.e. BAKARAJU DIWAKAR RAO , of this temple Chairman , he told that I will keep cases for all the villagers who belongs to Ghanpur Village.

So, I request the Commissioner of Endowment please solve the Problems above mentioned for this Temple . And Development of this temple. All the Villagers are facing troubles with this Chairman and AEO.

Thanking You,

Yours Faithfully
All Villagers.

(1) 9000229742
(2) 9640760067
(3) 9603150408
(4) N. Blue 9666783372
(5) M. Venkatesham
(6) 8096166923
(7) 9490604808

## సమస్యలపై పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీకి వినతిపత్రం అందజేసిన అడ్డగుట్ట కాలనీ వాసులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ త్వరలోనే అడ్డగుట్ట కాలనీ లో పర్యటిస్తానని అన్నారు. అడ్డగుట్ట కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని అన్నారు. అదేవిధంగా అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని అన్నారు. డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట కాలనీ వాసులు సుబ్బారావు, సత్యనారాయణ రాజు, వేణు మనోహార్ రెడ్డి, శివాజీ బాబు, రంగరాజు, వేణు గోపాల్, శ్రీనివాస్ రాజు, ఉమపతి, వెంకటేశ్వరరావు, పరమేశ్వర్, విశ్వనాథ్ రాజు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక్ నగర్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: శ్రామిక్ నగర్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం మౌలాలి డివిజన్ పరిధి లోని శ్రామికఱ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను తన కార్యా లయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. నూతనం గా ఏర్పాటు చేసిన శ్రామిక్ నగర్ కాలనీ ముఖద్వారం ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న సుమారు 1800 గజాల స్థలంలో పెద్ద పెద్ద రాళ్లు, రప్పలు ఉన్నాయని వాటిని తొలగించి, కాలనీకి ఉపయోగ పడే విధంగా పార్క్ తో పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు, ఎమ్మెల్యేను కోరారు.దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో మాట్లాడారు. పార్క్ అభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మోనార్ భాగ్యానంద్ రావు, శ్రామిక్



నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు గౌస్, అబ్దుల్ హమీద్, హేమంత్, కొంతం శ్రీనివాసరావు, మహమ్మద్ ఇస్మాయిల్, అబ్దుల్ రహమాన్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక ఎఫెక్ట్

**- అక్రమ నిర్మాణం నేలమట్టం చేసిన పంచాయతీ అధికారులు**

**- సూర్య వరుస కథనాలకు స్పందించిన డిఎల్పిఓ అనిత**

**- అక్రమ నిర్మాణాలు చేపట్టితే కఠిన చర్యలు : డి ఎల్ పి ఓ అనిత**



సూర్య
28 Jan 2025 - Page 1

అక్రమ వెంచర్లకు పంచాయతీ అధికారులు సపోర్టా??


శ్రీ రిధి హాబీట్రేట్స్ ఎల్.ఎల్.పి రఘునాథ్ డెవలపర్స్ లో అక్రమాలు.
అక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యమేలా?

కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మన్సాన్పల్లి గ్రామం అంటే భూ అక్రమాలకు రోజు రోజుకు అడ్డాగా మారుతుంది అనే కథనం దినపత్రికలలో ప్రచురించగా చర్యలు లేవు. వివరాల్లోకెళ్తే మనసాన్పల్లి గ్రామ సర్వేనెంబర్ 196,194,16, లో హైదరాబాద్కు చెందిన బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొండాపూర్ రెవెన్యూ ముని దేవునిపల్లి, మనసాన్పల్లి, లక్ష్మారెడ్డి గూడెం, గ్రామాల రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి శ్రీ రిధి హాబీట్రేట్స్ ఎల్.ఎల్.పి రఘునాథ్ డెవలపర్స్ పేరుతో నాలా కన్వర్షన్స్ చేసుకొని . పెద్దపెద్ద వాగులను ఇరిగేషన్ అధికారుల సహాయంతో చిన్నగా మార్చి తమ వెంచర్ కు అనుకూలంగా నాలాలపై అద్భుతమైన రోడ్లు ఏర్పాటు చేశారు. రోజుకో మాట మారుస్తున్న పంచాయతీ అధికారులు. వివిధ పత్రికల్లో ప్రచురించిన చర్యలు శూన్యం. శంకర్పల్లి నుండి వికారాబాద్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న మనసాన్పల్లి గ్రామ సర్వేనెంబర్ 196, 194 లో వెంచర్ యజమానులు 35 గుంటలు గ్రామానికి గిఫ్టుగా చేసి ఆ తర్వాత మమ్మల్ని ఎవరేం చేస్తారులే అనే ఉద్దేశంతో 196 సర్వే నెంబర్లో ప్రహరి గోడ,ఆర్చ్ నిర్మాణం పనులు నేల రోజుల నుండి కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణం వద్దకు వెళ్లి2వ నోటీస్ ఇవ్వకుండా వెలుతిరిగిన పంచాయతీ అధికారులు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీ అధికారులు అక్రమంగా నిర్మాణాలు వెంచర్ కు అక్రమ నిర్మాణాలు నిలుపుట కొరకై 18-01-2025 రోజున మొదటి నోటీసు జారీ చేశారు. సోమవారం అక్రమంగా నిర్మిస్తున్న వెంచర్ వద్దకు వెళ్లి ఫోటోలు తీసుకొని వారికి నోటీసు ఇవ్వకుండా కార్యాలయం నుండి సాంకేతిక కారణాల వల్ల నోటీసులు ఇవ్వలేదన్నారు అక్రమ నిర్మాణాలు చేస్తున్న వెంచర్ పై పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కొండాపూర్ మేజర్ న్యూస్: అక్రమ నిర్మాణాలపై స్పందించని పంచాయతీ అధికారులు సపోర్ట్ అనేశీర్షిక సూర్య వరుస కథనాలపై మంగళవారం మధ్యాహ్నం జిల్లా అధికారి డి ఎల్ పి ఓ అనిత తోపాటు మండల ఎంపీ ఓ శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ నవీన్ లు కలిసి మంగళవారం మధ్యాహ్నం శ్రీ రిధి హాబీట్రేడ్స్ ఎల్.ఎల్.పి రఘునాథ్ డెవలపర్స్ లో అక్రమ నిర్మాణ పనులు ప్రహరి గోడ,ఆర్చ్ నిర్మాణం పనులు కొనసాగుతుండగా నోటీసులు ఇచ్చిన వినకుండా నిర్లక్ష్యం వహించిన మనసాన్పల్లి గ్రామ సర్వేనెంబర్ 196,194,16, లో జిల్లా అధికారులతో పాటు మండల అధికారులు ఉక్కు పాదం మోపి అక్రమ నిర్మాణాలు జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ అనిత మాట్లాడుతూ మండలంలో గ్రామ మండల పంచాయతీ అధికారుల అనుమతులు లేకుండా ఏలాంటి నిర్మాణాలు చేపట్టిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వెంచర్లు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## టీపీసీసీ అధ్యక్షుని కలిసిన టీజీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల




హైదరాబాద్ / మేజర్ న్యూస్: టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన తెలంగాణ రాష్ట్ర,బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్. ఈ మేరకు అనేక సమస్యల పరిస్కారం కోసం ఆయనకు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ, మ్యానిఫేస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ జాతీయ నాయకులు, పార్లమెంట్ పక్ష నేత, రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, సామాజిక న్యాయ సాధన మేరకు స్థానిక సంస్థల్లో, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మునిసిపాలిటీలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిచాలని,
కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలని,ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్, టీచర్ల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు టికెట్స్ కేటాయించాలని, వినతి పత్రంలో కోరుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే ఓవర్సిస్ (బీసీ విదేశీ విద్యానిది) పథకం గత ప్రభుత్వం హయాం నుంచి అటకేక్కిందని, తక్షణమే నిధులు విడుదల చెయ్యాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుల కు ఇచ్చిన వినతి పత్రంలో మేకపోతులు కోరారు.బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్, స్కాలర్ షీప్స్ పెండింగ్ బకాయిలు వెంటనే రేలీజ్ చెయ్యాలని, రాష్టంలోనీ ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 42శాతం బీసీ లకు కేటాంచాలని, అనేక సమస్యల పై పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించిన బృందంలో, పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగాని భిక్షపతి గౌడ్, టి బిసిసిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తౌటం సత్యం నేత, మహేష్ ముదిరాజ్ ,రాకేష్ యాదవ్ , అభిషేక్ పటేల్, సలీమ్ పైల్మాన్, లక్మి ప్రసన్న, పాల్గొన్నారు.

## పిరమిడ్ సమీపంలో వీధి కుక్కల దాడిలో జింక మృతి





కడ్తాల్, మేజర్న్యూస్ (జనవరి 29): కడ్తాల్ మండలం అన్మాస్పల్లి సగ్రామశివారులోని మహేశ్వర మహాపిరమిడ్ సమీపంలో బుధవారం వీధి కుక్కలు దాడిచేసిన ఘటనలో జింక మృతిచెందినట్లు కడ్తాల్ మండల పశువైద్యాధికారి కేతావత్ భానునాయక్ తెలిపారు. ఈ మేరకు కుక్కల దాడిలో మచ్చల జింక మెడ, ఇతర శరీరభాగాల్లో తీవ్ర గాయాలు కావడంతో జింక ఊపిరి ఆడక మృతిచెందడం జరిగిందని, అటవిశాఖ సెక్షన్ ఆఫీసర్ ఎండి హుస్సేన్ సిఫారస్తో మృతిచెందిన జింకకు పోస్టుమార్టం నిర్వహించిచ నివేదిక అందజేయడం జరిగిందని బానునాయక్ తెలిపారు.

## జాతీయసమైఖ్యత, స్నేహభావం పెంపుకు క్రీడాపోటీలు దోహదం
### – నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్



నందిగామ, మేజర్న్యూస్ (జనవరి 29):జాతీయ సమైఖ్యత, స్నేహభావం పెంపుకు క్రీడాపోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్ అన్నారు. క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో రాణించి జన్మనిచ్చిన తల్లిదండ్రులు, పుట్టిపెరిగిన గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన ఆకాంక్షించారు. నందిగామ మండల కేంద్రంలోని విక్టరీ గ్రౌండ్లో మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ సహకారంతో ఏర్పాటుచేసిన ఎన్పిఎల్ –8 ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బుధవారం సి.ఐ ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుల్లో క్రీడల ద్వారనే ఆత్మస్థైర్యం, దృఢసంకల్పం పెంపొందుతుందన్నారు. ఆటల్లో గెలుపు, ఓటములు సహజమని , ఆటలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన క్రీడాకారులందరినీ అభినందించారు. అంతకుముందు జరిగిన టోర్నమెంట్లో ప్రెస్ అండ్ పోలీస్, సీనియర్ విక్టరీ జట్ల మధ్య హోరా హోరిగా జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్లో అనూహ్య పరిణామాల మధ్య విక్టరీ క్రికెట్ జట్టు సభ్యులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 38 పరుగుల తేడాతో విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ఆయా జట్ల క్రీడాకారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణాలు
### మునిదేవుని పల్లి సర్వేనెంబర్ 60లో అక్రమ నిర్మాణాలు.



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని ముని దేవుని పల్లి గ్రామ సర్వేనెంబర్ 60లో ఎలాంటి అను మతులు లేకుండా హైదరాబాద్ కు చెందిన ఆనంద్ కుమార్ రెడ్డి తన వ్యవసాయ పొలంలో నాలా కన్వర్షన్ లేకుండా బిల్డింగ్ నిర్మాణాల కొరకు పునాది పనులు కొనసాగుతున్నాయి. ఓవైపు జిల్లాస్థాయి అధికారులు అక్రమాలకు పాల్పడం వారిపై చర్యలు తీసుకోమన్న గ్రామ సంబంధిత పంచాయతీ సెక్రెటరీ వారిపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో తెలియని పరిస్థితి నెలకొంది. రెవెన్యూ కార్యాలయంలో దాదాపు 20 రోజుల నుండి సర్వేనెంబర్ పై ఓవైపు రైతులు రియాక్టర్ల మధ్యల గొడవలు జరుగుతున్న నాకేం సంబంధం లేదన్నట్టుగా పంచాయతీ సెక్రెటరీ అక్రమ నిర్మాణాలను ఎందుకు ఆపడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు లేని పక్షంలో జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.